ప్రజాశక్తి

సోమవారం 20 జనవరి 2025 8 పేజీలు

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

సింహపురి ఉద్యమ కెరటం జక్కా వెంకన్న !

పేద ప్రజలకు అండ దండా - ఏడు దశాబ్దాల పోరాట ప్రస్థానం

జక్కా వెంకయ్య

జక్కా వెంకయ్య ...ఇది పేరు కాదు...సింహపురిలో ఎర్రజెండా బ్రాండ్ ..పేద ప్రజల ఆత్మ బంధువు. నెల్లూరు జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రలో కలికితురాయి...ఏడు దశాబ్దాలు అరుపెరగని పోరాట ధీరుడు...పేద ప్రజల ఆశాజ్యోతి.. కార్మిక, కర్షక, కష్టజీవులకు కొండంత అండ...బడుగు, బలహీనవర్గాలకు ఆప్తుడు.. ఎన్నో ఉద్యమాల రూపశిల్పి.... రాజకీయ నేతలకు జక్కా వెంకయ్య... పేద ప్రజలు, కార్మికులు, కష్టజీవులకు వెంకన్న... ఆప్తులకు జెవి... ప్రస్తుత రాజకీయాల్లో ఏ రోజు ఏ పార్టీలో ఉంటారో తెలియని పరిస్థితి. తాను నమ్మిన సిద్ధాంతం కోసం ఎత్తిన జెండాను దించకుండా 70 సంవత్సరాలు అలుపెరగక పోరాడిన యోధుడు.1930 నవంబర్ 3 కోవూరు మండలం, దామరమడుగు గ్రామంలో జన్మించిన జక్కావెంకయ్య 2018 మే 29న తుది శ్వాస విడిచారు.

ప్రజాశక్తి- నెల్లూరు ప్రతినిధి

సిపిఎం సీనియర్ నాయకులు జక్కా వెంకయ్య సింహపురి రాజకీయ చరిత్రలో ఒక వేగు చుక్క! భూస్వామ్య రాజకీయాలు, పెత్తందారులు రాజ్యమేలుతోన్న తరుణంలో పేద ప్రజల కోసం తానున్నానంటూ సింహపురి గడ్డపై ఉదయించారు. నెల్లూరు జిల్లాలోని బుచ్చిరెడ్డిపాళెం మండలం, దామరమడుగు గ్రామంలో 1930 నవంబర్ 3న జక్కా రమణయ్య, జక్కా శంకరమ్మ దంపతులకు జన్మించారు. బుచ్చిరెడ్డిపాళెంలోని హైస్కూల్‌లో ఎస్ఎస్ఎల్‌సి చదివారు. 1951 వరకు గ్రామంలో వ్యవసాయం చేశారు. 1948 నుంచి 1951 వరకు ఆనాటి కమ్యూనిస్టుపార్టీ నిషేదంలో ఉన్నందున రహస్య జీవితం గడిపే కమ్యూనిస్టు నాయకులకు దామరుమడుగులో తలదాచుకునేవారు. గ్రామంలో జక్కా వెంకయ్య వారికి రక్షణగా ఉండేవారు. 1948లో మద్రాసు ప్రభుత్వం కమ్యూనిస్టు పార్టీని నిషేధించింది. దామరమడుగు గ్రామంలో జక్కా వెంకయ్యను అరెస్టు చేసి కోవూరు కోర్టులో 15రోజులు రిమాండ్‌లో ఉంచారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తికోసం సాగిన వీర తెలంగాణ విప్లవ పోరాట స్ఫూర్తితో, డాక్టర్ జెట్టిశేషారెడ్డి ప్రోత్సాహంతో ఆయన పార్టీ సభ్యులుగా చేరారు. 1951లోనే దామరమడుగు గ్రామంలో కమ్యూనిస్టు పార్టీ శాఖను ఏర్పాటు చేశారు. 1953లో వ్యవసాయ కూలీలకు ఆరు సవా సేర్లు కూలి కావాలని స్వగ్రామం నుంచి జరిగిన పోరాటానికి ఆయన నాయకత్వం వహించారు. 1956లో కమ్యూనిస్టు పార్టీ జిల్లా కమిటీ సభ్యునిగా ఎన్నికయ్యారు. 1957లో దామరమడుగు గ్రామ సర్పంచిగా ఎన్నికయ్యారు. 1957నుంచి 1964 వరకూ దామరమడుగు సర్పంచిగా గ్రామాభివృద్ధికి ఎనలేని కృషిచేశారు 1965లో ఉద్యమలో భాగంగా రాజమండ్రి సెంట్రల్ జైల్లో సంవత్సరం ఐదు నెలలు జైలు జీవితం గడిపారు. కమ్యూనిస్టు ఉద్యమంలో ఆటుపోట్లు చోటుచేసుకున్న సమయంలో ఆయన సిపిఎం వైపు గట్టిగా నిలిచారు. జిల్లాలో సిపిఎం అభివృద్ధికి కృషి చేశారు. 1969లో సిపిఎం జిల్లా కమిటీ, రాష్ట్ర కమిటీ సభ్యునిగా ఎన్నికయ్యారు. 1972లోనే అల్లూరు నియోజకవర్గం శాసనసభ్యునిగా పోటీ చేసి కేవలం 504ఓట్ల తేడాతో ఓడిపోయారు. 1958 నుంచి 1972వరకూ జిల్లాలోని చెరువులోతట్టు బంజరు సాగు దార్ల పోరాటానికి నాయకత్వం వహించారు. జిల్లాలో సుమారు 10వేల ఎకరాలు రైతులకు దక్కేలా చూశారు. 1974లో బంజరు భూముల ఆక్రమణ, వ్యవసాయ కూలీల కూలిరేట్ల కోసం జరిగిన పోరాటానికి జక్కా నాయకత్వం వహించారు. 1974లో మేలో జరిగిన చారిత్రాత్మక రైల్వే సమ్మెను జయప్రదం చేసేందుకు రహస్య జీవితం గడుపుతూ కృషిచేశారు. 1975లో ఎమర్జెన్సీలో సంవత్సరం ఐదునెలలు నెల్లూరు జైలులో ఉన్నారు. మధ్యలో ఒక నెల ముషీరాబాద్ జైల్‌కు తరలించారు. జైల్లో ఉన్న

2లో

ఉద్యమాల రూపశిల్పి..!

. ప్రపంచ చరిత్రలో చిలిచిపోయిన సారా వ్యతిరేక ఉద్యమాన్ని జక్కా ముందుండి నడిపించారు. మహిళల పోరాటానికి ఆయన చేయూత ఇచ్చారు. జిల్లా సమాగ్రాభివృద్ధి, కృష్ణపట్నం పోర్టు సాధన, వ్యవసాయ కార్మికుల కూలీరేట్లు, , రైతులకు మద్దతు ధర, సోమశిల, కండలేరు ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలు, పెన్నా డెల్టా ఆధునికీకరణ, ఒక్కటేమిటి జిల్లాలో జరిగిన అన్ని ప్రజా ఉద్యమాలు, కార్మిక, కర్షక పోరాటాల్లో జక్కా వెంకయ్య పాత్ర ఎనలేనిది. ఎందరో ఉద్యమకారులను తయారుచేసిన వెంకన్న ప్రజల్లో హృదయాల్లో చెరగని ముద్ర వేశారు

లెనిన్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న నాయకులు

ప్రపంచ విప్లవోద్యమ చుక్కాని లెనిన్..

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రామ్ భూపాల్

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మార్క్స్ తదనంతరం విప్లవ కార్మికోద్యమం ప్రపంచానికి అందించిన గొప్ప మేధావి ఐవి. లెనిన్ అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి. రామ్ భూపాల్ పేర్కొన్నారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కేంద్రంలో వచ్చే నెల ఫిబ్రవరి 1,2,3 తేదీలలో జరగనున్న సిపిఎం 29వ రాష్ట్ర మహాసభల నేపథ్యంలో ఆదివారం ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని నేతాజీ క్లబ్లో పెట్టుబడి ప్రజాస్వామ్యం అనే అంశంపై సిపిఎం పట్టణ కార్యదర్శి కొప్పోలు డేవిడ్ రాజు అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా కళాకారుల పాటలతో అలరించారు. అనంతరం కామ్రేడ్ లెనిన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.. ఈ సందర్భంగా కామ్రేడ్ వి.రామ్ భూపాల్ మాట్లాడుతూ కామ్రేడ్ లెనిన్ దేశానికి చేసిన సేవలు గురించి వివరించారు.. దేశ ప్రజల జీవన వ్యవస్థ పెట్టుబడిదారుల కబంధహస్తాలలో ఉందని దీంతో దేశ ఆర్థిక జీవన వ్యవస్థ

2లో

ఫాగింగ్

గుడ్లూరు మండలంలో దోమల నివారణకు ఫాగింగ్ చేస్తున్న దృశ్యం వార్త

2లో

నరుకూరు సెంటర్‌లో ట్రాఫిక్ చిక్కులు..!

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

మండలంలోని నరుకూరు సెంటర్ నిత్యం ట్రాఫిక్ చట్రంలో చిక్కుకుంటోంది. ట్రాఫిక్ ను నియంత్రిం చాల్సిన పోలీసులు పట్టించుకోవడం లేదు. ఫలితంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు వర్ణ నాతీతంగా మారాయి. నరుకూరు సెంటర్ నెల్లూరు రూరల్ మండల పరిధిలోకి వస్తుంది. దాంతో ఇక్కడ ట్రాఫిక్ ను నియం త్రించే బాధ్యత రూరల్ పోలీసులది. అయితే ట్రాఫి క్ స మస్య పరిష్కారంపై రూరల్ పో లీసులు చర్యలు తీసు కునే విష యంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండ డంతో ఈ సెంటర్లో నిత్యం ట్రాఫిక్ జామ్ అవుతూ ఉంటుంది. దాంతో అటు ప్రజలు, ఇటు వాహనాల చోద కులు అనేక ఇ బ్బందులను ఎదు ర్కొంటున్నారు. దుకాణాల యజ మానులు ఏకంగా సగం రోడ్డును ఆ క్రమించు కోవడంతో వాహనాల రా కపోకలకు తీవ్ర అంతరాయం ఏర్ప డింది. మరి ముఖ్యాన్గా ఆదివారాల్లో ఈ సెంటర్లో పరిస్థితి అ త్యంత దా రుణంగా ఉంటుంది. అధిక సంఖ్య లో చేప లు, చికెన్, మటన్ అంగళ్ల దర్శనమిస్తాయి. దాంతో పా దచారు లు సైతం అవస్థలు పడు తుంటారు. ద్విచక్ర వాహనాల రాకపోకలకు కూ డా అంతరాయం క లుగు తుంటే, ఇ క ఆటోలు, కార్లు, ట్రాక్టర్లు, బస్సు లు, లారీల రాకపోకల పరిస్థితి అగ మ్యగోచరంగా మారింది. ప్రతిరో జూ ఉదయం

2లో

నరుకూరు సెంటర్లో ట్రాఫిక్ జామ్ అయిన దృశ్యం

కమ్యూనిస్టు వనంలో ఎర్ర మందారం..

5లో

జిల్లాలో లెప్రసీపై ఇంటింటి సర్వే

4లో

మహాసభలను జయప్రదం చేద్దాం : సిపిఎం

8లో

నిరాశజనకంగా 'మామిడి'పూత

ఫలించని రైతుల ప్రయత్నాలు

ప్రజాశక్తి-కందుకూరు

అదును దాటిపోతున్న మామిడి తోటల్లో పూతలు రావడం లేదు. ఇప్పటివరకు 50శాతం లోపు తోటల్లో మాత్రమే పూతలు వచ్చాయి. కందుకూరు నియోజకవర్గంలో దాదాపు 14వేల ఎకరాలలో మామిడి తోటలు ఉన్నాయి. ఉలవపాడు ,గుడ్లూరు మండలాలలో మామిడి తోటల విస్తీర్ణం ఎక్కువ. మామిడి తోటలో సాధారణంగా డిసెంబర్ -జనవరి నెలలో పూతలు వస్తాయి. జనవరి మూడో వారం లోకి ప్రవేశిస్తున్న ఇంకా పూతలు తక్కువగానే కనిపిస్తున్నాయి. ఇసుక నేలల్లోని మామిడి తోటలో 50 శాతానికి పైగా పూతల రాగా ఎర్ర నేలల్లోని తోటల్లో మాత్రం 30శాతం లోపు పూతల మాత్రమే కనిపిస్తున్నాయి. నియోజకవర్గంలో ఇసుక నేలల్లో మామిడి తోటలో విస్తీర్ణం తక్కువ. ఉలవపాడు మండలంలోని మన్నేటికోట ,ఆత్మకూరు, ఉలవపాడు ,కరేడు, చాకిచెర్ల, రామాయపట్నం వంటి కొన్ని గ్రామాలకే ఇసుక నెలలో మామిడి తోటలు పరిమితం. ఉలవపాడు మండలంలోని వీరేపల్లి ,చాగొల్లు ,కష్ణాపురం, భీమవరం, బద్దిపూడి గ్రామాల తో పాటు గుడ్లూరు

2లో

సింహపురి ఉద్యమ కెరటం జక్కా వెంకన్న

మొదటి పేజీ తరువాయి

సమయంలో రాజకీయ క్లాసులు బోధించారు. సత్యనారాయణరెడ్డి, గౌతు లచ్చన్న కూడా ఈయన క్లాసులు వినేవారు. 1978లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కోవూరు నియోజవకవర్గం నుంచి పోటీ చేసి ఓడిపోయారు. ఆ ఏడాదే జిల్లాలో బంజరు భూముల ఆక్రమణ ఉద్యమం ఉధృతంగా సాగింది. 1979 మార్చిలో రికార్డుల్లో లేకుండా చేసిన అదనపు భూములను బయటకు వెలికితీయాలనే పోరాటంలో యల్లాయపాలెంలో పోలీసు కాల్పులు జరిగాయి.అందులో గాలంకి తిరుపాలు మృతిచెందారు. 1979మేలో తుపాన్ సందర్భంగా జిల్లాలో అఖిలపక్ష రైతు ఉద్యమంలో కీలక పాత్ర వహించారు. పోరాట ఫలితంగా రైతులకు కొన్ని రాయితీలను ప్రభుత్వం అందించింది. ఉద్యమ సందర్భంగా కావలిలో జరిగిన కాల్పుల్లో గౌరవరం రైతు చింతా శేషారెడ్డి మృతిచెందారు. వారి కుటుంబాన్ని ఆదుకునేందుకు పార్టీ తరపున ఆర్థిక సాయం అందించారు. 1983 ఎన్నికల్లో కోవూరు అసెంబ్లీ నుంచి పోటీ చేసి ఓడిపోయారు. 1984లో జరిగిన ప్రజాస్వామ్య పునరుద్ధరణ పోరాటంలో చురుగ్గా పాల్గొన్నారు. 1985లో అల్లూరు నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఎంఎల్‌ఏగా గెలుపొందారు. నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషిచేశారు. రైతుల సమస్యలపై ప్రధాన దృష్టిపెట్టారు. 1989లో అల్లూరు నుంచి పోటీ చేసి ఓడిపోయారు. 1994లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అల్లూరు నుంచి పోటీ చేసి తిరిగి మళ్లీ ఎన్నికయ్యారు. 1996లో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యునిగా ఎన్నికయ్యారు. 2002లో ఆక్వా రైతుల సమస్యలపై జరిగిన దీర్ఘకాలిక పోరాటానికి జక్కా నాయకత్వం వహించారు. 2002లో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యునిగా ఎన్నికైయ్యారు. 2004లో ఆయనకు గుండెపోటు రావడంతో నెల్లూరు రామచంద్రారెడ్డి, చెన్నయ్‌లోని విజయ ఆస్పత్రిలో చికిత్స పొందారు.గుండె 30శాతమే పనిచేసినా 14 సంవత్సరాలు జీవించారు. డాక్టర్ శేషారెడ్డి విజ్ఞాన కేంద్రం ఏర్పాటులో కీలకంగా వ్యవహరించారు. జిల్లాలోని పేదలు, కార్మికులు, కర్షకులు, కష్టజీవులు, ఏ ఒక్కరికి చిన్నపాటి కష్టమొచ్చినా బాలాజీ నగర్‌లోని సిపిఎం కార్యాలయం., అందులో ఉండే జక్కా వెంకయ్య గుర్తుకు వచ్చేవారు. ఎవరు ఏ కష్టంతో వచ్చినా ఆయన అందుకు పరిష్కారం చూపేవారు.

నిరాశజనకంగా మామిడి పూత

మొదటి పేజీ తరువాయి

మండలంలోని అన్ని గ్రామాలలో ఎర్రనేలలోనే మామిడి తోటలు విస్తరించి ఉన్నాయి. కందుకూరు, వలేటివారిపాలెం, లింగసముద్రం మండలాల్లోనూ ఎర్రనేలలోనే మామిడి తోటలు ఉన్నాయి. ఎర్ర నేలల్లో తేమ తేమఅరక పోవడంతో పాటు వాతావరణ ప్రతికూలత మామిడి పూతలను ఆలస్యం చేస్తుంది. నవంబర్ ,డిసెంబర్ నెలలో కురిసిన వర్షాల వల్ల మామిడి తోటలు ఉన్న ఎర్రనేలల్లో తేమశాతం ఎక్కువగా ఉంది. నేలలోకి తేమ ఇంకిపోయే స్వభావం వల్ల ఇసుక నెలలోని పై పొరల్లో తేమ ఆరిపోతుంది. ఈ సమస్యల కి తోడు రాత్రి ఉష్ణోగ్రతలు మామిడి పూతలకు అవసరమైన అంతగా తగ్గటం లేదు. రాత్రి ఉష్ణోగ్రతలు 18-20 సెల్సియస్ డిగ్రీల మధ్య ఉంటే మామిడి పూతలు ఊపు అందుకుంటాయి. కానీ నాలుగైదు వారాలుగా రాత్రి ఉష్ణోగ్రతలు 22 -25 డిగ్రీల సెల్సియస్ వద్దనే తచ్చేటలాడుతోంది. నేలలో తేమ ఆరిపోయి వాతావరణం అనుకూలిస్తే ఫిబ్రవరి నెలలోనూ మామిడి తోటలో పూతలు వస్తాయి. అయితే అప్పటికి ఎండ వేడి ఎక్కువవుతుంది. పగటి ఉష్ణోగ్రత పెరిగే కొద్దీ మామిడి పూతల్లో పందే పాటు తగ్గే అవకాశం ఉంది. అంతేకాక మహమ్మారి వంటి తామర పురుగు పెచ్చరిల్లే ప్రమాదం లేకపోలేదు. సాధారణంగా పగటి ఉష్ణోగ్రత 35 డిగ్రీల సెల్సియస్ దాటితే తామర పురుగులు గుడ్లు ఉత్పత్తిని పెంచుకుంటాయి. ఉధృతం అవుతాయి. గత నాలుగైదులుగా మామిడి రైతులకు అనుభవంలోకి వచ్చిన దుస్థితి ఇది. తామర పురుగు పెరిగితే మామిడి పూతలు,పిందెలను నాశనం చేస్తాయి. పంట దిగుబడి తగ్గుతుంది. వచ్చే పంట దిగుబడిలోనూ మామిడికాయల నాణ్యత దెబ్బతింటుంది. ఇవి అన్ని ఆలోచించుకున్న రైతులు పూతలను త్వరగా తప్పించడానికి రకరకాల మందులు పిచికారీ చేస్తున్నారు. నేల స్వభావం ,ప్రతికూల వాతావరణం తమ పంతం వీడకపోవడంతో పూతలను సాధ్యమైనంత త్వరగా రప్పించడానికి రైతులు చేస్తున్న ప్రయత్నాలు ఫలించడం లేదు.

ప్రపంచ విప్లవోద్యమ చుక్కాని లెనిన్..

మొదటి పేజీ తరువాయి

గాడితప్పిందని కొనసాగుతుందన్నారు. దీంతో ప్రజా జీవన వ్యవస్థ గాడి తప్పిందని పెట్టుబడిదారులు దేశాన్ని శాసించే స్థితికి వచ్చారని తెలిపారు. దీంతో దేశ ఆర్థిక పరిస్థితిపై కూడా వీరి ప్రభావం చూపుతుందని ప్రభుత్వాలు ఇప్పటికైనా మేల్కొని పెట్టుబడి వ్యవస్థ పై దృష్టి సారించకపోతే దేశానికి పెను ప్రమాదం ఉందని తెలిపారు. ఇవాళ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు సూపర్ సిక్స్‌లు పథకాల ప్రవేశపెట్టారు ఈ సూపర్ సిక్స్ లో భాగంగా పెన్షన్లు పెంచినామని చెప్తున్నారు. పింఛన్లు అమలు చేశామని చెప్పుకుంటున్నారు. ఆ పెరిగిన డబ్బులకు తగ్గట్టుగా పాత పెన్షన్లు తొలగించేందుకు ప్రభుత్వం నిర్ణయించినట్లు కనబడుతుంది. ముఖ్యంగా వికలాంగులకు పెద్ద ఎత్తున కుదిస్తున్నారన్నారు. ఎందుకంటే శాశ్వత రోగులకు 18వేలు వస్తుంటే ఒక పెన్షన్ తీసేస్తే 18 మందికి సర్దుబాటు చేయొచ్చని వందమంది ఫంక్షన్ దారులకు కోత కోసి ఎక్కడ పెన్షన్ల పెంచిన మని చెప్పుకుంటున్నారు. ఇది డబ్బులు సర్దుబాటు వ్యవహారం లాగా ఉందన్నారు.. రెండవది ఉచిత సిలిండర్లు ప్రతి కుటుంబానికీ ఉచిత సిలిండర్లు సంవత్సరానికి మూడు ముందు మీరు డబ్బులు కట్టండి మేము మీ అకౌంట్లో డబ్బులు వేస్తాం అంటున్నారు.. గ్యాస్ తీసుకున్న వారికి సగం మంది కూడా డబ్బులు పడడం లేదన్నారు.. దానిపై శ్వేత పత్రం ప్రకటించమని అడుగుతున్నాము. దానిపై స్పందన లేదు.. నీకు రేషన్ కార్డు ఉంటే ఉచిత గ్యాస్ అందుతుంది. అసలు కార్డులే తీసేస్తే అసలు గ్యాస్ లేకుండా చేయొచ్చు కార్డులు వెరిఫికేషన్ చేస్తున్నారని అన్నారు. సంక్రాంతి లోపు ఎక్కడ గుంటలు లేని రోడ్లుగా నిర్మిస్తామని చెప్పారు.ఉచిత బస్సు ఊసే లేదు. వచ్చేనెల 1,2,3 తేదీల్లో జరగనున్న రాష్ట్ర మహాసభలలో ముఖ్యంగా రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై భవిష్యత్తులో తీసుకుపోయే కార్యక్రమాలపై నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. ఆంధ్ర రాష్ట్రంలో ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు కావస్తుంది ఇచ్చిన హామీలు అమలు కావడం లేదు. రెండవది ప్రజలపై భారం వేయడం. ఉదాహరణకి ఎలక్ట్రిసిటీ దాంట్లోనే విద్యుత్ ఛార్జీలు 15వేల కోట్ల రూపాయలు భారం వేశారు. 2025 మార్చి నుంచి మరోసారి 14,800 కోట్ల రూపాయలు వేయడానికి సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. స్థానిక సమస్యలు ఎన్నికలు దృష్టిలో పెట్టుకుని వాయిదా వేస్తారని లీకేజీ వార్తలు వస్తున్నాయన్నారు ప్రజలు భారాలు పడుతున్నాయని ఆందోళన పడుతుంటే ప్రభుత్వ అధినేతల మాత్రం ఉప ముఖ్యమంత్రి ఎవరు అని ఆందోళనలో వాళ్ల ఉన్నారు. ఇప్పుడున్న ఉప ముఖ్యమంత్రి కి మరొకరు పోటీ వస్తారని , వాళ్ల గోలలో వాళ్ళు ఉన్నారు. రైతాంగానికి వ్యవసాయం గిట్టుబాటు కావడం లేదు. వరి ధాన్యం పండిస్తున్న రైతులు సంఖ్య తగ్గిపోతుంది. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ఏమాత్రం సరిపడిపోయే పరిస్థితి లేదు. అదనంగా ప్రతి కింటాకు 500 రూపాయలు బోనస్ ఇవ్వాలని ఎప్పుడు ఇస్తున్న మద్దతు ధరకు 7550 రూపాయలు ఇస్తున్నారు. ఈ మద్దతు ధర రైతన్నకి ఏ విధంగా ఉపయోగపడదని, ఎక్కడ కంది కొనుగోలు కేంద్రాలు ప్రారంభించలేదు. దీనివల్ల రైతులు వ్యాపారస్తులకు అమ్ముకుంటున్నారు. వ్యాపారస్తులకి అమ్మబడిన తర్వాత ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కు ప్రకటించిన ధరకు కొనుక్కుంటుంది. కందులు 7550 మద్దతు ధరకు అదనంగా 1100 రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు. అదేవిధంగా ప్రజల్లో డీఎస్సీ యువత ఆశించారు. రెండుసార్లు ప్రకటించి వాయిదా వేశారు. ఇప్పటివరకు డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయలేదు అన్నారు. కార్యక్రమంలో జిల్లా కౌలు రైతు సంఘం నాయకులు గంటా లక్ష్మీపతి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మూలివెంగయ్య, అనంతసాగరం మండలం కార్యదర్శి అన్వర్ బాషా, సిఐటియు జిల్లా నాయకులు జీవి శివప్రసాద్, ఏపీ రైతు సంఘం ఆత్మకూరు మండల కార్యదర్శి లక్కు కృష్ణ ప్రసాద్, సిపిఎం సీనియర్ నాయకులు ఆళ్ల హజరత్తయ్య, వాగాల శ్రీహరి, మహేష్, పెంచలయ్య, డివైఎఫ్ఐ నాయకులు నంద శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

నరుకూరు సెంటర్‌లో ట్రాఫిక్ చిక్కులు..!

మొదటి పేజీ తరువాయి

మొదలుకొని అర్ధరాత్రి వ రకు ప్రజలు ట్రా ఫిక్ సమస్యను ఎ దుర్కొవాల్సి వస్తుండడం విచారక రం. కాసేపు ట్రాఫిక్ సమస్యను పక్క న పెడితే మద్యం మత్తులో మందు బాబులు పాల్పడు తున్న ఘర్షణలు ప్రజలను తీవ్ర ఆందోళనకు గురిచే స్తోంది. ఎప్పుడు ఎ టువంటి అవాం ఛనీయ సంఘటనలు సంభవిస్తా యో నని ప్రజలు, ముఖ్యంగా వాహ నాల చోదకులు ఆందో ళన చెందు తున్నా రు. వాస్తవానికి ఈ సెంటర్లో పోలీసు ఔట్ పోస్టు ఏర్పాటు చే యాల్సిన అవసరం ఎంతైనా వుం ది. అయితే పోలీసు ఉన్నతాధికారు లు అదిశలో ఎందుకు చర్యలు తీ సుకో వడంలేదన్నది అర్ధంగాని అం శమైంది.

ఇక ఆదివారాలు, పర్వదినాలలో ఇక్కడ పరిస్థితి "దిన దినగండం.. నూరేళ్ల ఆయుష్షు" అన్నచందంగా మారింది. జిల్లా వ్యాప్తంగా తోటపల్లి గూడూరు మండలం కోడూరు బీచ్ కి వందల సంఖ్యలో ద్విచక్రవాహ నాలు, ఆటోలు, కార్లు తదితర వా హనాల్లో ప్రజలు వస్తుంటారు. అ త్యంత వేగంతో వాహనాలు ఈ సెం టర్ గుండా కోడూరు బీచ్ కు వెళ తుంటాయి. వాహనాల వేగాన్ని అ దుపు చేసేందుకు సరైన స్పీడ్ బ్రేక ర్స్ లేవు. వాహనాల వేగాన్ని ని యంత్రించేందుకు పోలీసులు లేక పోవడంతో ఈ సెంటర్ ప్రమాదాల క నిలయంగా మారింది. నిత్యం ట్రాఫిక్ బంధనంలో వుంటున్న నరు కూరు సెంటర్లో పరిస్థితి చక్కదిద్దే విషయంలో రూరల్ పోలీసులు అ నుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరి పట్ల ప్రజ లు తీవ్ర అసంతప్తిని వ్యక్తం చేస్తు న్నారు. ఇప్పటికయినా పోలీసు ఉ న్నత అధికారులు జోక్యం చేసుకొని నరుకూరు సెంటర్లో నెలకొంటున్న ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాల ని వాహనదారులు, స్థానికులు కో రుతున్నారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు కనిగిరి రోడ్ లో ఉన్న శ్రీ అయ్యప్ప సేవా సంఘం వారి ఆధ్వర్యంలో డబ్బుగొట్టు వసుంధర జన్మదిన సందర్భంగా వారి కుటుంబసభ్యులు జయంత్ , వసుంధర , కుమారుడు విక్రమాదిత్య, వ కుమార్తె నిత్యశ్రీల చేతుల మీదగా పేదలకు దుప్పట్లు , ఆహార పొట్లాలు ఆదివారం పంపిణీ చేయడమైనది.ఈ కార్యక్రంలో అయ్యప్ప సేవా సంఘం నాయకులు పాల్గొన్నారు.

'చదవడం మాకిష్టం'

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు శాఖా గ్రంథాలయంలో ఆదివారం చదవడం మాకు ఇష్టం కార్యక్రమం విద్యార్థులతో నిర్వహించడం జరిగినది. ఏడుగురు విద్యార్థులు ఈ కార్యక్రంలో పాల్గొన్నారు. నీతి కథలు చదివించడం జరిగినది.గ్రంథాలయాను ఉపయోగించుకుని విద్యార్థులు ప్రయోజకులు కావాలని గ్రంథపాలకురాలు కోరారు.

దోమల నివారణకు ఫాగింగ్

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్

గుడ్లూరు మండలంలోని చిమిడితిపాడులో దోమలు విపరీతంగా ఉన్న కారణంగా విష జ్వరాలు ప్రభలుతున్నాయని చేమిడదపాడు గ్రామస్తులుఆందోళనవ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సర్పంచి చిత్తార మల్లికార్జున ఆదివారం ఫాగింగ్ చేయించారు.

ఎఐవైఎఫ్ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కందుకూరు

శ్రీకాకుళం జిల్లాలో ఫిబ్రవరి 6నుండి9 వరకు జరిగే ఏఐవైఎఫ్ 22వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు చేకూరి దుర్గాప్రసాద్, బొజ్జ చంద్రమోహన్ లు కోరారు. కందుకూరు పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో ఏఐవైఎఫ్ 22వ రాష్ట్ర మహాసభల పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు మాట్లాడుతూ అఖిల భారత యువజన సమాఖ్య ప్రతినిత్యం యువత కోసం పోరాడుతూ వారి హక్కుల సాధనకై నిరంతరం కషి చేస్తుందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర

ప్రభుత్వాలు యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని నమ్మబలికి గద్దెనెక్కిన అనంతరం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం లేదని అలాంటి సందర్భంలో ఏఐవైఎఫ్ పోరాట ప్రతిమ ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించుటలో ప్రముఖ పాత్ర పోషిస్తుందని తెలిపారు. శ్రీకాకుళంలో జరిగే ఏఐవైఎఫ్ 22వ రాష్ట్ర మహాసభలకు రాష్ట్ర నలుమూలల నుండి యువతీ యువకులు విరివిరి గా పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ గౌరవ అధ్యక్షులు యర్రంశెట్టి ఆనందమోహన్, నాయకులు అనిల్, కృష్ణ, రవి, సిపిఐ నాయకులు రాము, అంజయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మహాసభల జయప్రదానికి పిలుపు

పలుచోట్ల వాల్‌పోస్టర్‌లు ఆవిష్కరణ

పోస్టర్లు అంటిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-ఉదయగిరి

నెల్లూరు జిల్లాలో రెండోసారి జరుగుతున్న సిపిఎం 27వ మహాసభలను ప్రతిఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం నాయకులు కాకు వెంకటయ్య, నాయబ్ వాల్‌పోస్టర్లను వీధివీధిన, వాడవాడలో అంటించారు. ఈ సందర్భంగా ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆర్‌టిసి డిపో పంచాయతీ కార్యాలయం మెయిన్ బజార్ తహశీల్దార్ కార్యాలయం బస్టాండ్ సెంటర్ ఎంపిడిఒ తదితర కార్యాలయ ఆవరణ గోడలకు పలు వీధుల్లో బిజ్జంపల్లి గ్రామంలో వారు వాల్‌పోస్టర్‌లను అంటించారు. అనంతరం జిల్లాలో జరిగే 47 సంస్థల తర్వాత రెండోసారి జరుగుతుందని ఈ మహాసభకు రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ పాల్గొంటారని నియోజకవర్గంలో ఇంతవరకు పరిష్కారం కానీ ప్రధానమైన సమస్యలపై చర్చ జరిగి పరిష్కారానికి చేపట్టాల్సిన కార్యక్రమాలు రూపొందించి ఉద్యమాలకు సిద్ధమవుతామ న్నారు. కావున సీతారాంపురం ఉదయగిరి మండలాల్లో ప్రతిఒక్కరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశాలు ఫిబ్రవరి 1, 2, 3వ తేదీల్లో నెల్లూరులో జరుగుతాయ న్నారు. కార్యక్రమంలో పలువురు సభ్యులు పాల్గొన్నారు.

ముత్తుకూరులో..

ప్రజాశక్తి-ముత్తుకూరు : సిపిఎం 27వ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్‌ను సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గడ్డం అంకయ్య, నాయకులు ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 1 2 3 తేదీలలో నెల్లూరులో 27వ రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయన్నారు. 3 తేదీ జరిగే ర్యాలీ బహిరంగ సభలో ముత్తుకూరు మండలం నుండి పెద్ద ఎత్తున ప్రజలు బహిరంగ సభకు తరలిరావాలని ఇంటికో మనిషి ఊరుకో బండి నెల్లూరుకు రండి అనే పిలుపుతో మండలంలో ఉన్న అన్ని గ్రామాల్లో ఇంటింటికి తిరిగి పిలుపునిచ్చా మన్నారు.కార్యక్రమంలో సిపిఎం నాయకులు నక్కరాధయ్య, చేవూరు మల్లికార్జున, దుంపల ఏడుకొండలు, నరేష్, పోలయ్య పాల్గొన్నారు.

ఉలవపాడులో...

ప్రజాశక్తి-ఉలవపాడు : సిపిఎం ఉలవపాడు ప్రాంతీయ కమిటీ ఆధ్వర్యంలో వరిగాచేను సంఘంలోని కమ్యూనిటీ హాల్లో ఆదివారం ఫిబ్రవరి 3న నెల్లూరు జరుగుతున్న సిపిఎం 27వ రాష్ట్ర మహాసభల గోడ పత్రికలను ఆ పార్టీ ప్రాంతీయ కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. సందర్భంగా సిపిఎం ఉలవపాడు ప్రాంతీయ కమిటీ కార్యదర్శి జి వి బి కుమార్ మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా సి పి ఎం అనేక సమస్యల పైన రాజీలేని పోరాటాలు నిర్వహించిందని తెలిపారు. కష్టజీవుల ఆశాజ్యోతి పుచ్చలపల్లి సుందరయ్య ప్రధాన కార్యదర్శిగా 1964లో సిపిఎం ఏర్పడిందని తెలిపారు. నెల్లూరు జిల్లాలో అక్షరాస్యత, వ్యతిరేక ఉద్యమం, వ్యవసాయ కార్మిక రైతాంగ పోరాటాలు నిర్వహించినా చరిత్ర సిపిఎం కు ఉందన్నారు. ఇటీవల జిల్లా సమగ్రాభివృద్ధిలో పాదయాత్రలు చేసిందని తెలిపారు. మత సామరస్యాల కోసం ప్రజలందరిని ఐక్యం చేసి లౌకిక వాదం, సామాజిక న్యాయం కోసం కృషి చేస్తుందన్నారు. నిత్యం కష్టజీవులు, కార్మికులు, రైతులు, దళితుల అభ్యున్నతి కోసం కషి చేసే సిపిఎం 27 రాష్ట్ర మహాసభలు 47 సంవత్సరాల తర్వాత నెల్లూరు నగరంలో ఫిబ్రవరి 1 2 3 తేదీల్లో జరుగుతుందని పేర్కొన్నారు. మూడో తేదీన మధ్యాహ్నం మూడు గంటలకు ప్రదర్శన, సాయంత్రం నాలుగు గంటలకు వి ఆర్ హై స్కూల్ గ్రౌండ్ లో బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. ఈ బహిరంగ సభలో సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు ఎం ఏ బేబీ, బివి రాఘవులు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసులు పాల్గొని ఉపన్యసిస్తారని తెలిపారు. ఈ సభకు అధిక సంఖ్యలో మన ప్రాంతం నుంచి హాజరు కావాలని కోరారు. గోడ పత్రిక ఆవిష్కరించిన వారిలో సిపిఎం ఉలవపాడు ప్రాంతీయ కమిటీ సభ్యులు మాదాల రమణయ్య, ఎస్.డి గౌస్ బాషా, ఎస్.డి జహీర్, కత్తి సుజాత, దార్ల మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

విడవలూరులో...

ప్రజాశక్తి-విడవలూరు : ఫిబ్రవరి 1. 2.3 తేదీలలో నెల్లూరు లో జరుగు రాష్ట్ర 27 వ మహాసభ లు జయప్రదం చేయాలని సిపిఎం నాయకులు పోస్టర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తుళ్లూరు గోపాల్, మడపర్తి అంకయ్య, రఘురామయ్య, ఏడుకొండలు, తదితర సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

స్కూటీపై ఉడాయిస్తున్న నిందితుడు

యువకుడి చేతివాటం

ప్రజాశక్తి-అల్లూరు

మండలంలోని ఆదినారాయణపురం అల్లూరు తహశీల్దార్ ఉద్యోగిని అంటూ ఓ యువకుడు చేతివాటం ప్రదర్శించిన తీరు అల్లూరులో చోటుచేసుకుంది. వివరాల మేరకు.. తాను తహశీల్దారు కార్యాలయంలో ఉద్యోగిని అంటూ పిల్లలు డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్లు తదితర అందిస్తానని మత్స్యకారులకు మాయ మాటలు చెప్పి, మైకు ద్వారా అనౌన్స్‌మెంట్ చేశాడు. చదువుకునే విద్యార్థులు ఆధార్‌లో ఎటువంటి మార్పులు చేర్పులు కావలన్నా డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్లు ఆడుతున్న నేపథ్యంలో మొన్నటిదాకా కావలి తహశీల్దార్ కార్యాలయంలో పని చేశానని ఇప్పుడు అల్లూరు తహశీల్దార్ కార్యాలనికి ట్రాన్స్‌ఫర్ అయ్యానని తన పేరు మహేష్ అంటూ ఆదినారాయణపురంలో ఒక్కొక్కరి దగ్గర నుంచి రూ.3వేలు వసూలు చేశారు. విషయం తెలిసిన కొంతమంది లేకరులకు సమాచారం అందిచారు. విలేకర్లు అక్కడికి చేరుకోగా మహేష్ అక్కడి నుంచి స్కుటిపై AP39FW5946 వాహనం పై ఉడాయించాడు. ఈ విషయంపై తహశీల్దార్ లక్ష్మీనారాయణకు కాల్ చేయగా మహేష్ అనే పేరు గల వారు తమ కార్యాలయంలో పనిచేయడం లేదని తెలిపారు. అనంతరం తహశీల్దార్ లక్ష్మీనారాయణ వివరణ కోరగా.. డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్లు కార్యాలయంలో ఇస్తారని అల్లా మోసపోవద్దని, తామేం కార్యాలయంలో ఒక్క రూపాయి కూడా ఆశించకుండా ప్రతి ఒక్కరికి డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్ అందిస్తున్నామ న్నారు. ఈ విషయంపై ఒక ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు.

నూతనంగా ఎన్నికైన ఐటా కార్యవర్గం

'ఐటా' కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-ఉదయగిరి

ఆల్ ఇండియా ఐడల్ టీచర్స్ అసోసియేషన్ ఐటా అధ్యక్ష కార్యదర్శులను జిల్లా ఎన్నిక పరిశీలకుల సమక్షంలో నూతన కమిటీను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఆదివారం స్థానిక జమాతే ఇస్లామీ హింద్ కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించి ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యాయులు ఎస్.ఫయాస్‌ను అధ్యక్షునిగా ఎస్.లియాఖత్ అలీని ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. అనంతరం ఉపాధ్యక్షులుగా ఎస్.రఫీ, ఎస్.ఎమ్‌డి.ఖలీల్‌లను జాయింట్ కార్యదర్శులుగా ఎస్.నాయబ్ రసూల్ ఎస్.మసూద్‌లను మదరసా కార్యదర్శిగా సయ్యద్ అఫ్రోజ్, కోశాధికారిగా ఎస్.నసురుల్లాహ్‌లను గౌరవ అధ్యక్షులుగా ఇస్మాయిల్ సాహెబ్‌ను ముఖ్య సలహాదారునిగా ఎస్.మున్నాను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు ఎస్.ఫేయాజ్ మాట్లాడుతూ ఐటా ఉపాధ్యాయుల హక్కులే కాకుండా వారి బాధ్యతలను కూడా గుర్తు చేస్తుందన్నారు. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించే ఉపాధ్యాయులు సమాజానికి ఆదర్శంగా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో ఎన్నికల పరిశీలన నిర్వాహకులు ఐటా మాజీ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.అబ్దుల్ రజాక్, మాజీ జాతీయ కార్యదర్శి ఎస్.షాకీర్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

కత్తెర పురుగు నష్టాన్ని గుర్తించాలి

ప్రజాశక్తి - ఉదయగిరి

మొక్కజొన్నలో కత్తెర పురుగు చేసే నష్టంపై సమగ్ర యాజమాన్య పద్ధతులపై రైతులు అవగాహన కలిగి ఉండాలని మండల వ్యవసాయ అధికారి ఆంజనేయులు నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో మొక్కజొన్న పంటలను పరిశీలించామని అందులో గుర్తించిన తెగులుపై రైతులు పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆదాయాన్ని ఆహారం గానే గాక, దానా రూపంలోనూ, పశువులకు మేతగాను, వివిధ పరిశ్రమల్లో ముడి సరుకు గాను కాయగూరగాను ఉపయోగించడం జరుగుతున్నదన్నారు. ఇప్పటికే మండలంలో మొక్కజొన్న సాగు 150 నుండి 200 ఎకరాలు దిగుబడి ఎకరాకు 4500 కిలోలు దిగుబడులు రావచ్చన్నారు.

మొక్కజొన్న తోటలో పరిశీలిస్తున్న అధికారులు

పంటకు చేరిన కత్తెర పురుగు

కత్తెర పురుగు నివారణ చర్యలు

మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణకై సస్యరక్షణ చర్యలు గుర్తింపు చిహ్నాలు గొంగళి పురుగు ముఖంపై తిరగబడిన 'వై' ఆకారంలో తెల్లని చారను కలిగి ఉంటుందని తెలిపారు. గొంగళి పురుగు ఉదర భాగంలో ఆఖరి ఖండితంపై నల్లటి నాలుగు చుక్కలు చతురస్రకారంలో ఉంటాయన్నారు.

గొంగళి పురుగు నష్టపరిచే విధానం

మొదటి దశ గొంగళి పురుగులు ఆకులపై పత్ర హరితాన్ని గోకి తింటూ ఆకులపై రంధ్రాలను చేస్తూ ఉంటాయని ఈ రంధ్రాలు ఆకులపై నిలువుగా కనిపిస్తాయ న్నారు. గొంగళి పురుగు పెరిగేకొద్దీ ఆకుల చివరల నుండి తింటూ ఆకులను కత్తిరించిన ట్లుగా కనిపిస్తూ ఆకులను పూర్తిగా తిను వేయుట గమనించవచ్చని ఆకు సుడులను కాండాన్ని కూడా తొలచి రంధ్రాలను చేసి పంటను నష్టపరుస్తుందన్నారు. మొక్కజొన్న కంకి లేత కండె భాగాన్ని కూడా తిని నష్టపరుస్తుందన్నారు.

చేపట్టవలసిన సమగ్ర యాజమాన్యం

వేసవికాలం లోతు దుక్కులు దున్ను కోవాలని పంట చుట్టూ నాలుగు వరసలు నేపియర్ గడ్డిని ఎర్ర పంటగా వేసుకోవాలన్నారు. ఎకరానికి 5 లింగాకర్షగా బుట్టలను ఏర్పాటు చేసుకొని కత్తెర పురుగు గుడ్లను గమనించిన వెంటనే ఎకరానికి ఒక లీటరు వేప నూనె లేదా 5శాతం వేప గింజల కషాయాన్ని పిచికారి చేయాలన్నారు. తొలి దశలో గొంగళి పురుగులను నివారించుటకు ఎగరానికి 500 ఎం ఎల్ క్లోరిఫైరీఫాస్ లేదా 400 ఎం ఎల్ ఫినాల్ఫాస్ట్ మందులను పిచికారి చేసుకోవాలన్నారు. గొంగళి పురుగుల ఉధృతి ఎక్కువగా ఉంటే ఇమామెట్టిన్ బెంజోయేట్ 5 ఎస్ డి 80 గ్రా లేదా స్పైనోసాడ్ 45శాతం ఎసి 60 ఎం ఎల్ ఎకరానికి సుడులు లోపలి ఆకులు పూర్తిగా తడిచేటట్లు పిచికారి చేయాలన్నారు. అవస రాన్ని బట్టి 2 నుండి 3 సార్లు మందును పిచికారి చేసి ఈ పురుగు ఉనికిని రైతులు ఎప్పటికప్పుడు గమనిస్తూ సరైన యాజ మాన్య పద్ధతులను సరైన సమయంలో పాటించి ఈ పురుగు యొక్క ఉద్రితిని పురుగు వలన కలిగే అపారమైన నష్టాన్ని నివారించవచ్చు అని వివరించారు. ఈ పద్ధతులను మండల రైతులు ఉపయోగించు కొని అధిక దిగుబడులను పొందాలన్నారు.

టిడిపి శాశ్వత సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి దుత్తలూరు

ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆధ్వరంయలో మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సింగవరం వెంకటేశ్వర్ రెడ్డి టిడిపి శాశ్వత సభ్యతాన్ని తీసుకున్నారు. అనంతరం ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వంపై నాయకులు ఎంతో ఆనందంగా ఉన్నారన్నారు. తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వం తీసుకున్న సింగవరపు వెంకటేశ్వర్ రెడ్డిని శాసనసభ్యులు కాకర్ల సురేష్ ప్రత్యేకంగా అభినందించారు.

CHANGE OF NAME

We, THUMMALA VENKATA SUBBAIAH & THUMMALA SUPRIYA Parents of Thummala Poojitha Residing at D.No. 2-179, B C Colony, Thikkavaram, Pallavolu, Marripadu (M), SPSR Nellore Dt.- 524312(A.P) declare that our daughter name has changed to **THUMMALA POOJITHA** (New Name) from TUMALLA POOJITHA (Old Name)

మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

దళితుల అరెస్టు సిగ్గుచేటు..

ప్రజాశక్తి-నెల్లూరు

నెల్లూరు రూరల్ మండలంలోని దొంతాలి గ్రామ మాలవాడలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం పెట్టాలనుకుని సన్నాహాలు చేసుకుంటుంటే, దానిని ఓర్వలేని గ్రామంలోని టిడిపికి సంబంధించిన పెత్తందారులు మలినేని వెంకయ్య నాయుడు, రాచకొండ రమణయ్య నాయుడు చండీ శంకరయ్య యాదవ్ చండీ మురళి కూడపలుక్కొని దళితవాడకు సంబంధించిన ముగ్గురు యువకులపై పిండి కట్టలు దొంగిలించారని దొంగతనం మోపారని సిపిఎం నాయకులు పేర్కొన్నారు. వారిని ఉదయం నుంచి సాయంత్రం వరకు స్టేషన్లో కూర్చోబెట్టడాన్ని సిపిఎం నెల్లూరు రూరల్ మండల కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దళితుల్లో వస్తున్న చైతన్యాన్ని తట్టుకోలేక తెలుగుదేశం పార్టీ నాయకులు ఈ రకంగా వ్యవహరించడం అన్యాయమన్నారు. వెంటనే పైన తెలిపిన పెత్తందారులపై అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. విగ్రహం పెట్టుకునేందుకు గ్రామంలో ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పించేందుకు పోలీసు వారు సహకరించాలని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆలూరి తిరుపాలు, అల్లాడి గోపాల్, కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు జి.సుధీర్, రాష్ట్ర కమిటీ మెంబర్ పచ్చ కిరణ్, గ్రామస్తులు శ్రీపతి వెంకయ్య, శ్రీపతి దయాకర్ రావు, శ్రీపతి వెంకట శేషయ్య, శ్రీపతి జనార్ధన, నిడిగుంట పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో 'లెప్రసీ'పై ఇంటింటి సర్వే

ఎయిడ్స్ అండ్ లెప్రసీ నివారణాధికారి డాక్టర్ ఖాదర్ వలీ

ప్రజాశక్తి-నెల్లూరు

భావితరాలకు లెప్రసీ రహిత సమాజాన్ని అందజేయాలన్న లక్ష్యంతో రాష్ట్ర వ్యాప్తంగా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఇంటింటికి తిరిగి సర్వే నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంది. అందులో భాగంగా జిల్లాలో జనవరి 20వ తేదీ నుంచి ఫిబ్రవరి 2వ తేదీ వరకు ఇంటింటి సర్వే చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నిర్ణయం తీసుకుంది. జిల్లాలో ఈ సర్వే కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేసేందుకు ఎటువంటి చర్యలు తీసుకుందో.. ఎయిడ్స్ అండ్ లెప్రసీ నివారణాధికారి డాక్టర్ ఖాదర్ వలీ మాటల్లో ...

ప్రశ్న. లెప్రసీ రహిత సమాజాన్ని రూపొందించేందుకు వైద్య ఆరోగ్యశాఖ పలు కార్యక్రమాలు నిర్వహిస్తుంది. ఆ కార్యక్రమాలు జిల్లాలో నిర్వహించేందుకు ఎటువంటి చర్యలు తీసుకుంటుంది..?

జవాబు. కుష్టు వ్యాధిని నివారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు ఇప్పటికే 'స్పర్శ' కార్యక్రమం నిర్వహించాం. ఈ కార్యక్రమంలో భాగంగా వైద్య ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి తిరిగి ఈ వ్యాధిపై ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టింది. ప్రస్తుతం 20వ తేదీ నుంచి ఫిబ్రవరి 2వ తేదీ వరకు ఇంటింటికి తిరిగి లెప్రసీ వ్యాధి గ్రస్తులను గుర్తించడం, అనుమానం ఉన్న వారికి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయడం వంటి కార్యక్రమం చేపడుతుంది. ఈ కార్యక్రమ లక్ష్యాన్ని అధిగమించేందుకు నగరంలోని అర్బన్ హెల్త్ సెంటర్ సిబ్బందికి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని సిబ్బందికి శిక్షణా కార్యక్రమాలు సైతం పూర్తి చేశాం. ప్రతి ఆశా కార్యకర్త, ఒక మగ వాలంటీరు ఇంటింటికి వెళ్లి ఈ సర్వే కార్యక్రమాన్ని 14 రోజులు సక్రమంగా నిర్వహించి పూర్తి స్థాయిలో నివేదికను రూపొందించి ప్రభుత్వానికి అందజేస్తాం.

ప్రశ్న. స్పర్శ కార్యక్రమం నిర్వహణ ముఖ్య ఉద్దేశం ఏమిటీ.. ఈ కార్యక్రమంలో ఎటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు..?

జవాబు. ప్రతి సంవత్సరం గాంధీజీ వర్ధంతి రోజును పురస్కరించుకొని వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో కుష్టు వ్యాధి నిర్మూలన దినోత్సవ కార్యక్రమాలు (స్పర్శ లెప్రసీ అవగాహన కార్యక్రమాలు) నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ కార్యక్రమం ముఖ్య ఆలోచన కుష్టు వ్యాధిని పూర్తి స్థాయిలో నివారించి భవిష్యత్తు తరాలకు లెప్రసీ రహిత సమాజాన్ని అందజేయాలన్నది. పట్టణ ప్రాంతాల్లో ఉన్న అర్బన్ హెల్త్ సెంటర్లల్లో పనిచేస్తున్న వైద్య ఆరోగ్య సిబ్బంది తమ పరిధిలోని ప్రాంతాలకు వెళ్లి లెప్రసీ వ్యాధిపై ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించడం, అనుమానితులు ఎవరైనా ఉంటే గుర్తించి పరీక్షలు చేసి వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వాడుకోవాల్సిన మందులు అందజేస్తున్నాం.

ప్రశ్న. లెప్రసీ వ్యాధి లక్షణాలు ఏమిటీ.. ఎలా వ్యాపిస్తుంది.. చికిత్స విధానాలు అందుబాటులో ఉన్నాయా..?

జవాబు. శరీరంపై పోలిపోయిన, రాగి రంగులో మచ్చలు ఏర్పడినా.. ఆ మచ్చలపై స్పర్శ లేక నొప్పి లేకపోయినా వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. శరీరంలో ముఖ్యంగా పాదాలు, చేతులు, వేళ్ల తిమ్మెరలు పెడుతునా, చర్మం దళసరిగా మారిపోతున్నా.. ముఖ్యంగా ముఖంనూనె రాసినట్లు నిగనిగలాడుతూ కనిపిస్తే కుష్టు వ్యాధి లక్షణాలుగా భావించి వెంటనే వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసుకోవాలి. లెప్రసీ వ్యాధి వల్ల శరీరం అంతా పుండ్లుతో నిండిపోతుంది. ఇది చర్మానికి, నాడీ వ్యవస్థకు సంబంధించిన దీర్ఘకాలిక వ్యాధి. మ్యూకస్ పొరను ప్రభావితం చేస్తుంది. క్షయ కారకమైన మైక్రోబ్యాక్టీరియాకు చాలా దగ్గర సంబంధం ఉంటుంది. ఈ బ్యాక్టీరియా పేరు మైక్రో బ్యాక్టీరియం లెప్రేగా పిలుస్తారు. ముఖ్యంగా ఛాతీ, పొట్టపైన పొక్కులు లేవడం కనిపిస్తుంది. కుష్టు వ్యాధి ఇతర అంటువ్యాధుల వలే ఒక సూక్ష్మక్రిమి వల్ల వస్తుంది. 1873 సంవత్సరం హాన్సన్ అను నార్వే శాస్త్రవేత్త ఈ వ్యాధికి కారణమైన జీవిని సూక్ష్మదర్శనిలో గుర్తించాడు. ఈ వ్యాధి వ్యాధిగ్రస్తుని నుండి గాలి ద్వారా, సన్నిహిత సంబంధాల ద్వారా ఇతరులకు సులువుగా వ్యాప్తి చెందుతుంది.

ఇంటర్వ్యూ

ప్రశ్న. ఈ వ్యాధిగ్రస్తులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏమిటి, ఎన్ని రోజుల్లో లెప్రసీ వ్యాధి నయం అవుతుంది..?

జవాబు. ఎవరైనా కుష్టు వ్యాధి లక్షణాలను గుర్తించినా.. అనుమానం వచ్చిన వెంటనే సమీపంలోని కుష్టువ్యాధి నిర్మూలన కేంద్రానికి వెళ్లి పరీక్షలు నిర్వహించుకోవాలి. వ్యాధి తీవ్రతను బట్టి 6 నెలల నుంచి 12 నెలల వరకు మందులు వాడాలి. ఈ వ్యాధికి గురైన వారు సమాచారాన్ని దాచడం వల్ల పక్కవారికి సంక్రమిస్తుంది. ఈ వ్యాధి నివారణకు బహుళ ఔషద (మల్టీ డ్రగ్) చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. ఈ చికిత్స ఎంతో నమ్మకమైంది. ఈ వ్యాధి ఏదశలో ఉన్నప్పటికీ ఈ మందులు క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల అంగవైకల్యాన్ని జయించవచ్చు. కుష్టు వ్యాధి సోకిన వ్యక్తికి ఒకటి నుంచి ఐదు మచ్చలు ఉంటే వారిని పాసీ బ్యాసిల్లరీ(పీబీ)గా గుర్తిస్తారు. వీరు 6 నెలలు వైద్యచికిత్సలు తీసుకోవాలి. ఐదు మచ్చలు కంటే ఎక్కువ మచ్చలు ఉంటే 12నెలలు చికిత్స ఉంటుంది. కనీసం 15 నెలల్లో కోర్సును పూర్తి చేయాలి. బహుళ ఔషధ చికిత్సతో కుష్టువ్యాధిని పూర్తిగా నయం చేయవచ్చు. దాదాపు రూ.15వేలు నుంచి రూ.20వేలు విలువ చేసే మందులు ఉచితంగా అందిస్తున్నాం. 6 నెలలు నుంచి 12 నెలల వరకు చికిత్స తీసుకుంటే కుష్టు వ్యాధి పూర్తిగా నయం అవుతుంది. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో కుష్టువ్యాధికి సంబంధించి మందులు అందుబాటులో ఉన్నాయి.

మద్యం షాపును మార్చాలని కందుకూరు సిఐ వెంకట్రావుకు వినతిపత్రం ఇస్తున్న ప్రజా సంఘాల నాయకులు

ప్రజల పక్షానే 'సిపిఎం'

- ప్రజాసంఘాల పోరాటంతో పోకూరులో మద్యంషాపు మార్పు..

- హర్షం వ్యక్తం చేస్తున్న దళితులు

ప్రజాశక్తి-వలేటివారిపాలెం

మండలంలోని పోకూరు దళిత కాలనీలో ఉన్న ప్రభుత్వ మద్యం షాపును ప్రజాసంఘాల పోరాటంతో ఎట్టకేలకు మరొక చోటుకు మార్చేందుకు షాపు నిర్వాహకులు చర్యలు చేపట్టారు. గతంలో పోకూరు జాతీయ రహదారికి అనుకుని ఉన్న ప్రభుత్వ మద్యం షాపును జాతీయ రహదారికి సమీపంలో ఉండకూడదన్న ప్రభుత్వ నిబంధనల మేరకు అక్కడ నుండి పోకూరు విప్పగుంట రోడ్డులో ఉన్న దళిత కాలనీ చివరన రెండు నెలల క్రితం ఏర్పాటు చేశారు. అయితే అప్పటి నుండి మద్యం షాపు నిర్వాహకులకు, దళితులకు మధ్య వివాదం కొనసాగతోంది. పోకూరు సెంటర్లో ఉన్న మద్యం షాపును దళిత కాలనీలో ఏర్పాటు చేయడాన్ని వారు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. మద్యంషాపు దళిత కాలనీలో ఏర్పాటు చేసినప్పటి నుండి స్థానికంగా ఉండే మహిళలు తమ అలవాటు ప్రకారం అటువైపుగా బహిర్భూమికి వెళ్లాలన్నా తాము తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, మందుబాబులు ఇక్కడ అతిగా మద్యం సేవించి అటువైపుగా వెళ్లే మహిళలపై అసభ్యంగా ప్రవర్తిస్తున్నట్లు చెబుతున్నారు. దాంతో స్థానికంగా ఉండే దళిత మహిళలు ఆ దారిన నడవాలంటేనే సంకోచించే పరిస్థితి ఏర్పడింది. మద్యంషాపు పోకూరు దళిత కాలనీలో ఏర్పాటు చేయడాన్ని నిరసిస్తూ కొందరు దళితులు కందుకూరు ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావును కూడా ఆయన స్వగృహంలో కలిసి మద్యం షాపు దళిత కాలనీలో ఉన్నందువల్ల ఏర్పడే ఇబ్బందులను ఎంఎల్ఎ దృష్టికి తెచ్చి షాపును అక్కడనుండి తొలగించాలని తెలిపారు. పోకూరు దళిత మహిళల ఆందోళనను తెలుసుకున్న సిపిఎం వలేటివారిపాలెం మండల ఇన్‌ఛార్జి జివిబి కుమార్ ఆధ్వర్యంలో ప్రజాసంఘాల నాయకులు, స్థానిక ఎంపిటిసి ప్రతినిధి నూకతోటి వీరనారాయణ, తదితరులు తమ ఆందోళనను ఉధృతం చేశారు. రెండు, మూడు సార్లు స్థానిక దళిత కాలనీ మహిళలతో వారు సమావేశం నిర్వహించి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. మద్యం దుకాణం మార్పే వారి సమస్యకు పరిష్కారమన్న నిర్ణయానికి వచ్చిన ప్రజాసంఘాల నాయకులు, సిపిఎం ఇన్‌ఛార్జి జివిబి కుమార్, నూకతోటి వీరనారాయణల ఆధ్వర్యంలో కందుకూరు ఎక్సైజ్ సిఐ వెంకట్రావును కలిసి వినతిపత్రం ఇచ్చారు. దళితుల సమస్యను ఎక్సైజ్ సిఐ సీరియస్‌గా తీసుకోలేదని గమనించిన ప్రజాసంఘాల నాయకులు మళ్లీ గత డిసెంబర్‌లో జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్‌ను కలిసి మద్యం షాపు ఏర్పాటు వల్ల దళితులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కలెక్టర్‌కు వివరించారు. దళితుల సమస్యపై స్థానికులంగా స్పందించిన జిల్లా కలెక్టర్ ఆనంద్ దళిత కాలనీ నుండి మద్యం షాపును వెంటనే మార్చాలని కందుకూరు ఎక్సైజ్ అధికారులకు ఉత్తర్వులిచ్చారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో పోకూరు దళిత కాలనీలో ఉన్న మద్యం షాపును అక్కడ నుండి మార్చక తప్పని పరిస్థితి ఏర్పడింది. తదుపరి కందుకూరు ఎక్సైజ్ అధికారుల సూచనలతో నిర్వాహకులు మద్యం దుకాణాన్ని అక్కడ నుండి మార్చాలని గత రెండు రోజులుగా ప్రయత్నాలు ప్రారంభించారు. గతంలో మద్యం షాపు ఉండి ప్రస్తుతం ఖాళీగా ఉన్న పోకూరు జాతీయ రహదారి పక్కన, భారత్ పెట్రోల్ బంకు వెనుక సమీపంలోని పొలాలలో గతంలో మద్యంషాపు ఉన్న రూముకు నిర్వాహకులు మరమ్మతులు కూడా చేపట్టారు. పోకూరు దళిత కాలనీ నుండి మద్యం దుకాణం మార్పుకు కృషి చేసిన సిపిఎం, ప్రజా సంఘాల నాయకులకు దళిత కాలనీవాసులు ఈ సందర్భంగా తమ అభినందనలు తెలియజేశారు.

పోకూరులో దళిత మహిళల నుండి సమస్యలు తెలుసుకుంటున్న సిపిఎం నాయకులు

పోరాటం ఫలించింది.. : జివిబి కుమార్, వలేటివారిపాలెం మండల సిపిఎం ఇన్‌ఛార్జి

పోకూరు దళిత కాలనీలో మద్యం దుకాణం ఏర్పాటుతో స్థానిక మహిళలు ఎంతో ఆందోళన చెందారు. దానిపై కందుకూరు సిఐ వెంకట్రావును పలుమార్లు కలిసి విన్నవించాము. తరువాత జిల్లా కలెక్టర్‌ను కూడా కలిసి క్షేత్రస్థాయిలోని పరిస్థితిని వివరించాము. కలెక్టర్ కూడా స్పందించి మద్యం దుకాణాన్ని నివాస ప్రాంతాల నుండి మార్చాలని ఉత్తర్వులిచ్చారు. ఈ నేపథ్యంలో కందుకూరు ఎక్సైజ్ సిఐ మద్యం దుకాణం నిర్వాహకులకు సమాచారం అందించి దుకాణాన్ని వెంటనే దళిత కాలనీ నుండి మార్చాలని సూచించారు. కలెక్టర్ ఆదేశాలతో పోకూరు దళిత మహిళలకు ఊరట లభించింది.

మద్యం షాపు తొలగింపు హర్షం
దొండిమద్దెల కొండమ్మ, స్థానికురాలు

బ్రాందీ షాపు ఇక్కడున్న ఈ రెండు నెలలు కొంత ఇబ్బందికరంగానే ఉండింది. మద్యం షాపును ఇక్కడ నుండి మరొక చోటుకు మారుస్తున్నారని తెలిసింది. చాలా సంతోషంగా అనిపించింది.

కమ్యూనిస్టు 'వనం'లో.. ఎర్ర 'మందారాలు'..!

- వందేళ్లలో ఎందరో విప్లవకారులు
- ప్రజల్లో మరుపురాని జ్ఞాపకాలు
- సిపిఎం రాష్ట్ర మహాసభల ప్రత్యేకం


మాలకొండారెడ్డి


మన్సూర్‌భాయ్


గోను చలపతి

చెంచయ్య

భారత కమ్యూనిస్టు పార్టీకి ఇటీవలే వందేళ్లు నిండాయి. ఈ కాలంలో నెల్లూరు జిల్లాలో కమ్యూనిస్టు నేతలు ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్నారు.. సిపిఎం ఏర్పడిన తర్వాత కమ్యూనిస్టుపార్టీ నెల్లూరు జిల్లా వ్యాపితంగా బలమైన వామపక్ష ఉద్యమాన్ని నిర్మించింది.. పుచ్చలపల్లి సుందరయ్య.. జక్కా వెంకయ్య... తోపాటు ఎందరో విప్లవకారుల త్యాగాల ఫలితంగా కమ్యూనిస్టులకు సింహపురిలో ప్రత్యేక గుర్తింపు వచ్చింది.. నోట్లు... ఓట్లు, సీట్లు.. నినాదంతో వెలిగిపోతోన్న రాజకీయాల్లో కార్మికులు.. కర్షకులు.. కష్టజీవులు.. సామాన్య ప్రజల కష్టాలు సమస్యల సాధనకు నిరంతరం పోరాటం సాగిస్తున్న సిపిఎం ప్రజలకు భరోసా ఇస్తుంది. ఫిబ్రవరి 1, 2, 3వ తేదీల్లో సిపిఎం రాష్ట్ర 27వ మహాసభలు నెల్లూరు నగరంలో జరగనున్నాయి. సింహపురి కమ్యూనిస్టు వనంలో ఎన్నో ఎర్ర మందారాలు పూశాయి.. ప్రజల కోసమే చివరి వరకు జీవించారు.. ఉద్యమంలో ప్రాణ త్యాగం చేసిన వారిలో కొందరు గురించి..

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

సిపిఎంకు ప్రత్యేక రాజకీయ చరిత్ర ఉంది. నెల్లూరు జిల్లాలో జరిగిన అనేక ఉద్యమాల్లో ఆపార్టీ నేతలు, కార్యకర్తలు ప్రాణత్యాగం చేశారు. మతోన్మోదారులు.. నక్సలైట్లు.. అరాచక శక్తుల చేతుల్లో ప్రాణాలు విడిచిన వారి ఎందరో ఉన్నారు. ఇప్పటికీ నెల్లూరు ఉద్యమంలో వారి పాత్ర ఆధిత్యమైనది...కార్మిక నాయకులుగా పేరున్న వి.మాలకొండారెడ్డి 1936 జూన్ 6న ఉదయగిరి ప్రాంతంలో కొండారెడ్డి , రమణమ్మకి జన్మించారు. 9 వతరగతి వరకు నెల్లూరలోనే చదువుకున్నారు. 1953 నుంచి పార్టీతో కొనసాగారు. 1969నుండి సిపిఎంకు పూర్తి కాలం కార్యకర్తగా మారారు. నెల్లూరు నగరంలో కీలకమైన నాయకులుగా ఎదిగారు. 1980లో నెల్లూరు ఎంఎల్‌ఎగా పోటీ చేశారు. 9440ఓట్లు వచ్చాయి. 1981లో మున్సిపల్ కౌన్సిలర్‌గా ఎన్నికయ్యారు. అదే ఏడాది సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. అప్పటి నుంచి ఆయన గొప్ప నాయకులుగా పేరు తెచ్చుకున్నారు. సిపిఎం ఎదుగుదల, ఆయన పేరును సహించని రాడికల్స్ ఆయనపై కత్తికట్టారు. 1985 మార్చి 28న మోడల్ స్కూల్ ప్రాంతంలో అత్యంత కిరాతకంగా హత్య చేశారు. 29న జరిగిన అంతియమాత్రలో వేలాది మంది పాల్గొన్నారు. ఇప్పటీ మాలకొండారెడ్డి పేరు చెబితే ఆపార్టీ నాయకులు, కార్యకర్తలకు ఉద్వేగం వస్తుంది. ఆయన పేరుపై నెల్లూరు నగరంలో కాలనీనే ఉంది. నెల్లూరు యువజనోద్యమంలో కీలకనీత మస్సూర్ . హలీమాబీ, హబీబుల్లా సాహెబ్ దంపతులకు 1942 ఏప్రిల్ 22న మస్సూర్ జన్మించారు. 1972లో ఆయన సిపిఎం సభ్యత్వం తీసుకున్నారు. నెల్లూరు యువజనోద్యమంలో కీలకనేతలు మారారు. నెల్లూరు నగరం కేంద్రంలో అనేక పోరాటాలకు న్యాయకత్వం వహించారు. 1978 డిసెంబర్ 28 రాత్రి 9 గంటల సమయంలో ఇంటికి వెళుతోన్న మస్సూర్‌పై గూండాలు గొడ్డళ్లు, బరెసలతో దాడిచేశారు. ఒంటినిండా గాయాలయ్యాయి. దాడిలో కుడిచేయి తెగిపోయింది. చనిపోయారని వదిలివెళ్లిపోయారు. ఆయనకు పిపిసిలో వైద్యం అందివ్వడంతో ప్రాణాలు నిలిచాయి. ఒక చేయి కోల్పోయారు. మళ్లీ తిరిగి డివైఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించారు. 1987 జనవరి 13న భోగి పండుగ రోజు ఏసి కూరగాయల మార్కెట్ వద్ద రాడికల్స్ ఆయనపై బరిసెలు, గొడ్డళ్లతో దాడిచేశారు. దాడిలో ఎడమ చేయి తెగిపడిపోయింది. ఈ దాడికి పాల్పడిన ఇద్దరు వ్యక్తులను ప్రజలు తరిమితరిమి కొట్టి చంపారు. మస్సూర్‌కు నెల్లూరులో వైద్యం అందించారు. మెరుగైన చికిత్సకోసం మద్రాసు తీసుకెళ్లారు. 14న ఆయన తుదిశ్వాస విడిచారు. మస్సూర్ రెండు చేతుల్లో నరికేశారు. శరీరాన్ని ముక్కలు ముక్కలుగా నరికారు. నెల్లూరు ప్రజల మనస్సుల్లో మన్సూర్ బాయ్‌గా చిరస్థాయిగా నిలిచిపోయారు.ఆయన పేరుపై నెల్లూరులో ఒక కాలనీ ఉంది..

మతోన్మాదుల దాడిలో వీరమరణం...!

గోను చలపతి, మేకల చెంచయ్య ఇద్దరు యువజన సంఘన నాయకులు నెల్లూరు నగరంలో డివైఎఫ్ఐ అభివృద్ధికి ఎంతో కృషిచేశారు. గోను చలపతి విద్యార్థి నాయకులుగా ఎదిగి, ఉమ్మారెడ్డిగుంట ప్రాంతానికి చెందిన ఆయన పార్టీలో కీలకంగా పనిశారు. 1970 మే 27న రాఘవయ్య , సుబ్బమ్మ దంపతులకు జన్మించారు. చెంచయ్య 1972 జూన్ 19 మేకల ధర్మయ్య, రమణమ్మ దంపతులకు పేద కుటుంబంలో జన్మించారు. నెల్లూరు నగరంతోపాటు, జిల్లాలో డివైఎఫ్ఐలో కీలకంగా పనిచేసిన వారిని మతోన్మాదులు అత్యంత కిరాతంగా హత్య చేశారు. 1998 జూన్ 18 నగరంలోని అర్చన థియేటర్ ప్రాంతం సినిమాకు వెళ్లిన ఇద్దరు నాయకులు అప్పుడే బయటకొచ్చారు. పథకం ప్రకారం బిజెపి గూండాలు కత్తులు, గొడ్డళ్లతో అతి కిరాతకంగా హత్యచేశారు. గుర్తుపట్టలేనంతగా నరికీ నరికీ చంపారు. యువజనోద్యంలో కీలకంగా ఉన్న ఇద్దరు నేతలను సిపిఎం కోల్పోయింది. ఈ ఇద్దరు నేతల పేరుపై చలపతి, చెంచయ్యనగర్‌లు నెల్లూరు నగరంలో ఉన్నారు.

భూపోరాటం...సారా ఉద్యమంలో..!

1979 ఫిబ్రవరిలో సిపిఎం ఆద్యర్యంలో కొడవలూరు మండలం, యల్లాయపాళెంలో జరిగిన భూపోరాటం ఎంతో ప్రత్యేకమైంది. ఇది నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి మామ ఊరు. పేదలు భూమికోసం పెద్ద ఉద్యమమే చేశారు. వందల మంది వివిధ రాకాల ఆందోళనలు చేశారు. ఎర్రజెండా చేతపట్టి భూమల్లోకి దిగేవారు. గ్రామంలో కమ్యూనిస్టులు పెద్ద ఎత్తున భూముల్లోకి దిగారు. అప్పటికే అక్కడకు వచ్చిన పోలీసులు లాఠీ ఛార్జీలు చేయడంతోపాటు, మహిళలపైన విచక్షణరహితంగా విరుచుకుపడ్డారు. ప్రజలు పెద్ద ఎత్తున రావడంతో పోలీసులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో 18 సంవత్సరాల యువకుడు గాలంకి తిరుపాలు కడుపులోకి తూటా దిగింది. ఈ పోరాటంలో ఉత్సాహంగా పాల్గొన్న వడ్లపూడి రమణమ్మపై పోలీసులు కాల్పులు జరిపారు. చేయికి తూట దిగింది. తిరుపాలు ఈ పోరాటంలో మృతి చెందారు. రమణమ్మకు చెయ్యి తొలగించారు. యల్లాయపాళెం భూపోరాటం రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు వచ్చింది. నెల్లూరు జిల్లాలో జరిగిన సారా వ్యతిరేక ఉద్యమం ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. 1992లో జిల్లా వ్యాపితంగా పెద్ద ఎత్తున పోరాటాల జరిగాయి. టిపి గూడూరు మండలం, నరుకూరు సెంటర్‌లో సారా దుకాణాన్ని మూయాలని అక్కడ ప్రజలు పోరాటం చేశారు. దుకాణి యజమాని రాడ్లు, కర్రలతో దాడి చేశారు. ఉద్యమంలో కీలకంగా ఉన్న వెలిచర్ల నారాయణపై దాడిచేశారు. 1992 నవంబర్ 25న మృతి చెందారు. ఇలా రాడికల్స్, బిజెపి గూండాలు,భూస్వాములు, దాడుల్లో ఎందరో సిపిఎం నాయకులు ప్రాణాలు కోల్పోయారు. ఎంతో చరిత్ర ఉన్న సిపిఎం రాష్ట్ర మహాసభలు నెల్లూరు నగరంలో జరగడం నిత్యం స్ఫూర్తిదాయకం.

రాష్ట్ర మహాసభలకు సిద్ధమవుతున్న కళాకారులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఫిబ్రవరి 1, 2, 3 తేదీలలో జరిగే సిపిఎం 27వ రాష్ట్ర మహాసభలు నెల్లూరులో జరిగే కళారూపాలలో రాష్ట్రవ్యాప్తంగా పాల్గొని కళారూపంలో భాగంగా ఆత్మకూరు డివిజన్ ఏకలవ్య నృత్య రూపకం రేపు ఏంటి, నాటిక, భూమికి పచ్చని పాటతో పాల్గొన్నారు. ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో కళాకారులకు నాటికలు, నృత్యాలు నేర్పించడం జరుగుతుంది. ఈ కళారూపకంలో ఆత్మకూరు డివిజన్ పరిధిలోని యువత పాల్గొంటారు. కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు కేసి, ప్రజానాట్యమండలి జిల్లా కమిటీ సభ్యులు షేక్ షుకూర్, ప్రజానాట్య మండలి సీనియర్ నాయకులు జక్కరయ్య, సుమన్, సీనియర్ నాయకులు ప్రజా గాయకుడు గద్దర్ బాబు, డ్యాన్స్ మాస్టర్ నూతలపాటి పెంచలయ్య, కళాకారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

గోడను తొలగించాలి

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండల పరిధిలోని అనుమసముద్రంపేట గ్రామంలోని దర్గా ఉత్తరపు దిక్కులో ఇతర దర్గాలకు రాకపోకలకు అడ్డంగా ఉన్న గోడను తొలగించాలని సిపిఎం మండల కార్యదర్శి నిస్సార్ అహ్మద్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎఎస్‌పేటలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఖాజా నాయబ్ రసూల్, దొరసానమ్మ అమ్మవార్ల దర్గా ఉంది. అక్కడకు వేలాదిమంది భక్తులు మొక్కులు తీర్చుకునేందుకు వస్తూ ఉంటారు. అంతేకాకుండా ఆ దర్గాకు సమీపంలో కొన్ని పురాతనమైన దర్గాలు ఉన్నాయి. గతంలో ఆ దర్గాలకు వెళ్లేందుకు దారి ఉండేదని, కొంతమంది దర్గాకు సంబంధించిన వ్యక్తులు, ఆ దారికి అడ్డుగా చిన్న గోడను ఏర్పాటు చేశారని, ఆ గోడను తొలగించమని ఇది వరకే దర్గా ఇఒకు అర్జీని సమర్పించి ఉన్నామని, అని ఇంతవరకు ఆ గోడను తొలగించలేదని పత్రికాముఖంగా ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిపిఎం మాజీ కార్యదర్శి సయ్యద్ అస్లాం, సిఐటియు నాయకులు గయాజ్, మైనార్టీ నాయకులు షకీల్ అహ్మద్, ఆవాజ్ నాయకులు గౌస్‌బాషా, ఖలీల్, దిలియాజ్, తదితరులు పాల్గొన్నారు.

విరాళం అందజేస్తున్న దృశ్యం

విరాళం అందజేత

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండల కేంద్రమైన వరికుంటపాడులో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న సంచిపోయిన మాలాద్రికి పాముూరు మానవతా సంస్థ ప్రతినిధులు ఆదివారం రూ.5వేలను విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో మానవతా సంస్థ అధ్యక్షులు ముసలయ్య, కార్యదర్శి బాబురావు, కన్వీనర్ వి.వెంకటేశ్వరరెడ్డి, మాజీ అధ్యక్షులు పి.తిరుపతిరెడ్డి, కృష్ణయ్య, నాగేశ్వరరావు, మాల్యాద్రి, భాషా మొహిద్దీన్, దామోదర్‌రావు, కరిముల్లా, రాఘవేంద్రరావు, మట్టి హరి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రచారజాతా జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాళెం

జనవరి 20వ తేదీ (సోమవారం) నుండి 24వ తేదీ వరకు నెల్లూరులో జరిగే సిపిఎం 27వ మహాసభలను జయప్రదం చేయాలని నెల్లూరు నుండి బయల్దేరుతున్న ప్రచారజాతాను జయప్రదం చేయాలని సిఐటియు మండల కార్యదర్శి చల్లకొలుసు మల్లికార్జున పిలుపునిచ్చారు. ఆదివారం భగత్‌సింగ్ కాలనీలో సిపిఎం మహాసభలను జయప్రదం చేయాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 1, 2, 3వ తేదీల్లో నెల్లూరులో జరిగే సిపిఎం రాష్ట్ర మహాసభలకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ మహాసభ సందర్భంగా 3వ తేదీన నెల్లూరు పట్టణంలో భారీ ప్రదర్శన, బహిరంగ సభ జరుగుతుందని ఈ సభకు రాష్ట్ర, జాతియ నాయకులు పాల్గొంటారని ఆయన తెలిపారు. సోమవారం 3 గంటలకు ఈ ప్రచార జాతాకు ఆర్‌టిసి బస్టాండ్ వద్ద స్వాగతం పలకాలని ఆయన కోరారు. ఈ ప్రచార జాతాకు స్వాగతం పలికేందుకు మండలంలోని సిఐటియు, సిపిఎం కార్యకర్తలు రావాల్సిందిగా కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు, ఆవాజ్ షేక్.జానిబాషా, నాయకులు దత్తశ్రీ కోటయ్య, డివైఎఫ్ఐ నాయకులు కొమ్మి శ్రీనివాసులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులను ఒత్తిడి చేయొద్దు..

ప్రజాశక్తి-కావలి

విద్యార్థులను అత్యధిక సమయం చదువు పేరుతో ఒత్తిడికి గురిచేయొద్దని కావలి పట్టణ ఎస్ఎఫ్ఐ నాయకులు పేర్కొన్నారు. ఈ విధమైన ఒత్తిడికి గురిచేసే ప్రయివేట్ విద్యాలయాలపై విద్యాశాఖ అధికారులు తగు చర్యలు చేపట్టాలని ఆదివారం ఉదయగిరి బ్రిడ్జి సెంటర్లో కలికి యానాదిరెడ్డి విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ అధ్యక్షులు అభిలాష్ మాట్లాడుతూ ప్రయివేట్ విద్యాలయాల వేధింపులకు దేశంలో రోజుకు 28మంది విద్యార్థులు చనిపోతున్నారని తెలిపారు. ప్రయివేట్ విద్యాలయాల వేధింపులను అధికారులు చూసి చూడనట్లు వ్యవహారిస్తున్నారని విమర్శించారు. విద్యాలయాలు నిబంధనల ప్రకారం నడిపేందుకు విద్యాశాఖాధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ. నాయకులు వరుణ్ కుమార్, ఆదిత్య, వాసు, హరి, నాని, సూర్య, రాధాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-బిట్రగుంట

27వ సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం సీనియర్ నాయకులు తాళ్లూరు మాలాద్రి పేర్కొన్నారు. మహాసభల వాల్ పోస్టర్‌ను ఆదివారం బోగోలు పార్టీ కార్యాలయంలో సిపిఎం కావలి ప్రాంతీయ కమిటీ కన్వీనర్ గడ్డం మాల్యాద్రి, కమిటీ నాయకులు తుమ్మల వెంకయ్య, సిఐటియు జిల్లా కమిటీ మెంబర్ చల్ల నరహరి, మండల వ్యకాసం నాయకులు పొట్లూరి శ్రీనివాసులుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 1, 2, 3వ తేదీలలో నెల్లూరులో జరగబోవు 27వ సిపిఐ, సిపిఎం రాష్ట్ర మహాసభలను ప్రజలు జయప్రదం చేయాలని, కావలి, జలదంకి, బోగోలు ప్రాంతీయ కమిటీ విజ్ఞప్తి చేస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సామాన్యులను ఆదుకోవడంలో విఫలమయ్యాయని, ప్రజల సమస్యలను పరిష్కరించుకునేందుకు సభలను ఏర్పాటు చేసి మన సమస్యలను పోరాడే దిశగా అడుగులు వేసి ముందుకు సగాలని తెలిపారు. పార్లమెంట్ సాక్షిగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌కు జరిగిన అవమానాన్ని తీవ్రంగా ప్రజలు ఖండిస్తున్నారని, సామాజిక న్యాయం కోసం, నిరుద్యోగ పరిష్కారం కోసం, రైతుల సమస్యల పరిష్కారం కోసం, అధిక ధరల నియంత్ర కోసం జరిగే ఉద్యమానికి ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని సభను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల సిపిఎం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సోలార్ సిస్టమ్ డ్రైవ్ చోరీ

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండల పరిధిలోని అనుమసముద్రంపేట గ్రామంలో నివాసం ఉంటున్న పులి వెంకట స్వామి కుమారుడు పులి ఉదయ్ కుమార్ అనే వ్యక్తికి సంబంధించిన, అనుముసముద్రం గ్రామ శివారులోని పొలంలో సోలార్ సిస్టమ్ డ్రైవ్ సుమారు రూ.25వేలు విలువగల డ్రైవ్‌ను వైర్లు కట్ చేసి, గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారని ఆవేదన వ్యక్తం చేశారు. కావున దయవుంచి ఆ దొంగలను పట్టుకోవాలని పోలీసు వారిని కోరారు.

క్రికెట్ విజేతలకు బహుమతులు

ప్రజాశక్తి-ఉదయగిరి

మండల పరిధిలోని వెంగళరావు నగర్ జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఎంకెఎస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బహుమతులు ప్రదానాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ ముత్యాలపాటి ఖాదర్ సాహెబ్ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ఎంకెఎస్ క్రికెట్ టోర్నమెంట్ పోటీల్లో చుట్టుపక్కల పరిసర ప్రాంతాల నుంచి అనేక టీంలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఆదివారం ఉత్కంఠంగా జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో వెంగళరావు నగర్ టీం విజేతగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీలో గెలుపొందిన విజేతలకు ప్రథమ ప్రథమ ద్వితీయ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ బహుమతులను ముఖ్య అతిథులు హనీఫ్ గుండుపల్లి ఖాధర్ భాషా షరీఫ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

వైసిపి జోలికొస్తే ఊరుకోం..

ప్రజాశక్తి-కావలి

వైసిపి నాయకులను, సానుభూతి పరులను ఇబ్బంది పెడితే ఊరుకోబోమని మాజీ మంత్రి, వైసిపి జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి హెచ్చరించారు. ఆదివారం కావలి ఏరియా ఆసుపత్రిలో టిడిపి నాయకుల దాడిలో గాయపడి, చికిత్స పొందుతున్న పల్లెబోయిన శ్రీనివాసులు రెడ్డిని కావలి మాజీ ఎంఎల్ఎ వైసిపి కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జితో కలిసొచ్చి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారం ఎవ్వరికీ శాశ్వతం కాదని తెలిపారు. బోగోలు మండలం ఏనుగుల బావి పంచాయతీ, కోళ్లదిన్నె గ్రామానికి చెందిన వైసిపి నాయకులపై, కార్యకర్తలపై దాడులు చేస్తారా..

డిఎస్‌పికి ఫిర్యాదు చేస్తున్న మాజీ మంత్రి కాకాణి

అధికారం ఉంటే ఏమైనా చేస్తారా.. ఇప్పటికే రాష్ట్రాన్ని రావణకాష్ట చేస్తున్నారని విమర్శించారు. వైసిపి నాయకులు ఏం భయపడొద్దని.. అవసరమైతే తనతో పాటు, మాజీ ఎంఎల్ఎ రామిరెడ్డి ఇద్దరం కూడా కలిసి వచ్చి నిలబడతామని భరోసానిచ్చారు. ఈ సందర్భంగా కావలి డిఎస్‌ఫి శ్రీధర్‌ను కలిసి కావలిలో జరుగుతున్న అరాచకాన్ని ఆపాలని కోరారు. టిడిపి నాయకులు శ్రీనివాసులు రెడ్డిని కొట్టారని తెలిపారు. గాయపడి, చికిత్స తీసుకుంటున్న శ్రీనివాసులురెడ్డిని మళ్లీ ఆస్పత్రిలో దాడి చేసి, కొట్టిన టిడిపి గుండాలు వంటేరు తిరుపతి, ప్రసన్న, గోపాల్, పెనుగొండయ్య, మరి కొందరిపై కేసులు పెట్టి, శిక్షించాలని డి.ఎస్.పి.ని కోరారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా కార్యదర్శి నెల్లూరు వెంకటేశ్వర్లు రెడ్డి, పట్టణాధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, షాహుల్ హమీద్, కనమర్లపూడి వెంకట నారాయణ, కనపర్తి రాజశేఖర్, గంధం ప్రసన్నాంజనేయులు, మద్దిబోయిన వీరరఘు, బీద రమేష్, తదితరులు పాల్గొన్నారు.

చర్చి వార్షికోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం బిట్రగుంటలోని తెలుగు బాప్టిస్ట్ చర్చి 62వ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాస్టర్ జిడిడి దివాకర్ పిఎబిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కావలి ముఖ్య అతిథిగా పాల్గొని వాక్యోపదేశం చేశారు. అనంతరం పేదలకు అన్నదానం, వస్త్రదాన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక సంఘ కాపరి సామ్యూల్, సెకరెట్రీ బంక ఫిలిప్, సంఘపెద్దలు సంఘస్తులు పాల్గొన్నారు.

ఆదరణ కేంద్రంలో అన్నదానం చేస్తున్న దృశ్యం

ఆదరణ కేంద్రంలో అన్నదానం

ప్రజాశక్తి-బిట్రగుంట

కావలి మండలం సిరిపురం గ్రామస్తులు ముక్కు సుబ్బులయ్య – కొండమ్మ వర్ధంతి సందర్భంగా వారి కుమారులు కోడళ్లు కుమార్తెలు అల్లుళు భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రంలో అనాథలకు బోజనం, పండ్లు స్వీట్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆదరణ కేంద్రం డైరక్టర్ సింహాద్రి రావు మాట్లాడుతూ ముక్కు వారి కుటుంబం తరుపున ప్రతి సంవత్సరం ఆదరణకేంద్రంలో అన్నదానం చేస్తున్నారని, ముక్కు బ్రదర్స్ సేవలు ప్రశంసనీయమన్నారు. కార్యక్రమంలో సుబ్రమణ్యం, సుబ్బులమ్మ, సుధాకర్, అమరావతి, తిరుమలరావు, మవమళ్ల నవీన్, ఆదిశేషులు, సూర్యతేజ, సుప్రజ, కోడళ్లు కొండమ్మ, రమణమ్మ, కనకమ్మ పాల్గొన్నారు.

38ఏళ్లుగా క్రికెట్ టోర్నమెంట్

- వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

నందమూరి అభిమాని జానా గిరిబాబు దృఢ సంకల్పంతోనే బసవరామతారకం మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌ను 38 సంవత్సరాలపాటు నిర్వహించడం సాధ్యమైందని నారాయణ విద్యాసంస్థల జిఎం విజయ్‌భాస్కర్ రెడ్డి అన్నారు. ఆదివారం జాన గిరిబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన బసవరామతారకం మెమోరియల్ జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ బహుమతి ప్రధానోత్సవ సభకు ముఖ్య అతిథులుగా వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మొదటి బహుమతి సాధించిన ఎన్ఎస్ఆర్‌సిసి జట్టుకు, ద్వితీయ బహుమతి సాధించిన సెవెన్ హిల్స్ పున్నూరు జట్టుకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌టిఆర్‌పై అభిమానంతో ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తేదీన గిరిబాబు 38 సంవత్సరాల పాటు క్రికెట్

విజేత జట్టుకు ట్రోఫీని అందజేస్తున్న దృశ్యం

టోర్నమెంట్‌ను జరపడం అభినందనీయమన్నారు. విద్యార్థి దశ నుంచే క్రీడలను అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా బాలకృష్ణ ఫ్యాన్స్ అధ్యక్షులు మంచి కంటి సుధాకర్, ఒకటో డివిజన్ కార్పొరేటర్ జాన నాగరాజు, టిడిపి జిల్లా కార్యనిర్వాక కార్యదర్శి పొన్నెబోయిన చెంచుకిషోర్, మునగాల రంగారావు, బసవరామ తారకం మెమోరియల్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

యోగి వేమన జయంతి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

యోగి వేమన జయంతి కార్యక్రమాన్ని మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. ముందుగా యోగివేమన చిత్రపటానికి పుష్పమాలతో అలంకరించి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన గురించిన విషయాలను తెలియజేస్తూ ఎంపిడిఒ ఐజాక్‌ప్రవీణ్, కార్యాలయ పరిపాలన అధికారి మాట్లాడారు. సమాజంలోని మూఢత్వాన్ని ఖండిస్తూ సులభశైలిలో ఆయన రాసిన పద్యాలు ఆంధ్ర రాష్ట్రంలో ఎనలేని ఆదరణకు నోచుకున్నాయని తెలిపారు. ఎంతో అర్థంతో కూడిన లోతైన భావాలను కూడా అందరికీ అర్థమయ్యేలా స్వచ్ఛ తెలుగులో ఆట వెలదిలో రాయడం వేమనకే సాధ్యమైందని తెలియజేశారు. 14వ శతాబ్ధానికి చెందిన గొప్ప ప్రజాకవి,

వేమన చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపిడిఒ ఐజాక్‌ప్రవీణ్

సంఘసంస్కర్త, ఆనాటి సామాజిక విప్లవకారుడుగా గుర్తింపు పొందిన ఆ మహనీయుని స్మరించుకోవడం అందరికీ గర్వకారణమని తెలియజేశారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కార్మికుల నిరసనను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-బిట్రగుంట

మాట్లాడుతున్న నాయకులు

రైల్వే ట్రాక్‌మెన్ సమస్యలపై బిట్రగుంటలో సోమవారం జరిగే నిరసన కార్యక్రమాన్ని రైల్వే కార్మికులు జయప్రదం చేయాలని బిట్రగుంట బ్రాంచ్ సౌత్ సెంట్రల్ మజ్దూర్ యూనియన్ చైర్మన్ మద్దిబోయిన శేషాద్రియాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా బిట్రగుంట బ్రాంచ్ సౌత్ సెంట్రల్ మజ్దూర్ యూనియన్ చైర్మన్ మద్దిబోయిన శేషాద్రియాదవ్ మాట్లాడుతూ రైల్వే కార్మికుల సమస్యల కోసం సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ కామ్రేడ్ సిహెచ్ శంకర్రావు పిలుపుమేరకు విజయవాడ డివిజన్ స్థాయిలో సోమవారం ఉదయం 7 గంటలకు బిట్రగుంట రైల్వే ఎస్ఎస్ఇపిడబ్ల్యూ రైల్వే కార్మికులు నిరసన కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలిపారు.

నేడు కళ్యాణోత్సవం

ప్రజాశక్తి కోవూరు

పోతురెడ్డిపాలెం గ్రామ ప్రదాత తిరుమూరు అశోక్ రెడ్డి దంపతులు ఆధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణోత్సవాన్ని సోమవారం అత్యంత వైభావంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శ్రీశైలం దేవస్థానం నుండి విచ్చేసిన ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు చేసి అన్ని రకాలు హోమాలు పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున గ్రామంలో ఏర్పాట్లు జరుగుతుందని ఈ కార్యక్రమానికి భక్తులు విచ్చేసి ఆశీస్సులు పొందాలని కోరారు.

డాక్టర్ రామ్‌ప్రసాద్ ఎన్నిక

ప్రజాశక్తి-కోవూరు

ప్రభుత్వ కళాశాల గెజిటెడ్ అధ్యాపక సంఘం జిల్లా యూనిట్ ఎన్నికలు ఆదివారం ప్రభుత్వ మహిళా కళాశాల డీకేలో నిర్వహించారు. ఈ సంఘం జిల్లా అధ్యక్షులుగా కోవూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల వాణిజ్య శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ కె.రామ్ ప్రసాద్ ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల్లో కార్యదర్శిగా కందుకూరు డిగ్రీ కళాశాల ఆంగ్ల అధ్యాపకులు డాక్టర్ రాజగోపాల్బాబు, జిల్లా యూనిట్ ఉపాధ్యక్షులుగా డీకే ప్రభుత్వ మహిళా కళాశాల అర్థశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ వి.చెంచురామయ్య, కోశాధికారిగా జంతు శాస్త్ర అధ్యాపకురాలు డాక్టర్ రజని, జిల్లా యూనిట్ కార్యదర్శిగా విడవలూరు ప్రభుత్వ డిగ్రీ క కాశాల వృక్ష శాస్త్ర అధ్యాపకులు కె.రవిచంద్రారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలకు పరిశీలకులుగా విడవలూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆంగ్ల అధ్యాపకులు డాక్టర్ వి.శివరామమూర్తి వ్యవహరించారు. ఈ సందర్భంగా ఎన్నికైన జిల్లా కమిటీ నేతలు మాట్లాడుతూ అధ్యాపకులకు సంబంధించిన వివిధ సమస్యలను తమ స్థాయిలో అంకితభావంతో పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ

సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నికైన సభ్యులను అధ్యాపకులు, కళాశాల ప్రిన్సిపాల్స్ ప్రత్యేకంగా అభినందించారు.

మరుగుదొడ్లు లేక ఇక్కట్లు..

అవస్థల్లో ప్రయాణికులు - పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి-మర్రిపాడు

నిత్యం ప్రయాణికులతో రద్దీగా ఉండే నెల్లూరు - ముంబై జాతీయ రహదారిపై మర్రిపాడు నాలుగు రోడ్ల కూడలిలో ప్రయాణికులకు మరుగుదొడ్లు లేకపోవడం తో ప్రయాణికులతో పాటు స్థానిక మహిళా వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. నెల్లూరు - ముంబై జాతీయ రహదారి కావడంతో నిత్యం వందలాది వాహనాలు రద్దీగా తిరుగుతుంటాయి. మండలం చుట్టుపక్కల గ్రామాలు, మండల కేంద్రానికి అధిక సంఖ్యలో మహిళలు వస్తుండడంతో అవస్థలు పడుతున్నారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న వ్యాపార దుకాణాలు అభివృద్ధి చెందుతున్నాయి. కానీ దుకాణాలలో వస్తువులు కొనుగోలుకు వచ్చిన మహిళలు, ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు మూత్ర విసర్జన చేయాలంటే నరకయాతన అనుభవించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రతిరోజు రాత్రి పగలు కర్నూలు అనంతపురం గుంతకల్లు కడప జిల్లాల నుండి నెల్లూరు మద్రాస్‌కు ప్రత్యేకంగా బస్సులు వస్తుంటాయి. ఆ సమయంలో బస్టాండ్ కూడలిలో బస్సులు నిలిపినప్పుడు సుదూర ప్రాంతాల నుండి వచ్చిన ప్రయాణికులు మూత్ర మల విసర్జన చేయాలంటే మరుగుదొడ్లు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిరు వ్యాపారాలు చేసే మహిళలు ప్రయాణికులు అధికారులకు చెప్పిన చలనం లేదు. పాలకులు పట్టీపట్టనట్లు

వ్యవహరిస్తున్నారు. మండల స్థాయి అధికారులు నాలుగు రోడ్ల కూడలిలో మరుగుదొడ్ల నిర్మాణానికి సహకరిస్తే గ్రామ పంచాయతీ మరుగుదొడ్ల పరిరక్షణ పరిశుభ్రత బాధ్యత తీసుకుంటూ ప్రయాణికుల అవసరాలను తీర్చేందుకు కృషి చేస్తుందన్నారు.

యోగి వేమనకు నివాళి

ప్రజాశక్తి-నెల్లూరు

సరళమైన పద్యాల ద్వారా వ్యవహారిక తెలుగు భాషలో జీవిత సత్యాలను తెలిపిన గొప్ప తత్వవేత్త, ప్రజాకవి యోగివేమన అని జిల్లా రెవెన్యూ అధికారి జె. ఉదయ భాస్కరరావు అన్నారు.ఆదివారం యోగివేమన జయంతి సందర్భంగా కలెక్టరేట్లో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన యోగివేమన చిత్రపటానికి డి ఆర్ ఓ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతసాగరం మండలం చిలకలమర్రి జడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు నిహారిక, సాయి భార్గవి, శంకర్ వేమన పద్యాలను వీనుల విందుగా ఆలపించారు. సత్యం , ధర్మం సమానత్వం, మానవతా విలువల పై ప్రత్యేక దష్టి పెట్టి , సామాజిక సమస్యలను తమ పద్యాల ద్వారా ఎలుగెత్తి చాటిన గొప్పకవి యోగి వేమన అని డి ఆర్ ఓ అన్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో విజయ్ కుమార్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

గుడ్లూరు : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంపీడీవో వై వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో యోగి వేమన జయంతి వేడుకలు ఘనంగా ఆదివారం నిర్వహించారు యోగి వేమన గారిని ఆదర్శంగా తీసుకొని ఆయన బాటలో అందరూ నడవాలని ఎంపీడీవో అన్నారు మతాలకి కులాలకి అతీతంగా సమాజంలో పేరుకుపోయిన మూఢనమ్మకాల నిర్మూలన కోసం యోగి వేమన జీవించినంత కాలం కషి చేశారని ఎంపీడీవో కొనియాడారు. గ్రామ సర్పంచ్ పాలకుర్తి శంకర్ ఎంపీడీవో కార్యాలయం అధికారులు విలేఖరిలో పాల్గొన్నారు.

శిథిలావస్థలో గ్రంథాలయం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

ఎఎస్‌పేట గ్రామ పరిధిలోని గ్రంథాలయం శిథిలావస్థకు చేరుకుంది. ఈ గ్రంథాలయానికి నిరంతరం కస్తూర్బాగాంధీ, మోడల్ పాఠశాల, నిరుద్యోగ యువత, సీనియర్ సిటిజన్స్ ఇతర పాఠశాల విద్యార్థులు, విశ్రాంతి ఉద్యోగులు తదితరులు నిరంతరం వస్తూ ఉంటారు. ఇక్కడ ఉండే గ్రంథాలయంలో మరొక రూమ్‌లో పశువైద్యశాల

ఏర్పాటు చేసినట్లు, కావున ఆ వైద్యశాలకు భవనానికి కేటాయించి, లేక వేరేచోటుకు మార్చడం చేసి, శిథిలావస్థలో ఉన్న గ్రంథాలయాన్ని బాగు చేయడం లేక నూతన భవనాన్ని నిర్మించడం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి మొగల్ నిసార్ అహ్మద్ గ్రంథాలయాన్ని సందర్శించి తెలియజేశారు. అలా చేయని పరిస్థితిలో ఏదైనా ప్రమాదం జరిగే అవకాశం ఉందని వారి వ్యాఖ్యానించారు.

గుడ్లూరులో వేమన చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న దృశ్యం

కోడూరు తీరంలో పర్యాటకుల సందడి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

పర్యాటకుల రాకపోకలతో ఆదివారం తోటపల్లిగూడూ రు మండలం కోడూరు సముద్ర తీరం కలకళలా డింది. దాంతో తీరంలో సందడి వా తావరణం నెలకొంది. జిల్లా నలు మూలల నుంచి పెద్ద సంఖ్యలో ప్ర జలు కోడూరు తీరానికి తరలివచ్చా రు. ఉదయం నుంచి సాయంత్రం వ రకు ప్రజల రాకపోకలు సాగాయి. కుటుంబాల సమే తంగా కదలి వచ్చి తీరం వెంబడి సందడి చేశారు. ము ఖ్యంగా యువత ఆటపాటలతో సం దడి చేసింది.

ఈ సందర్భంగా ఎటు వంటి అవాంఛనీయ సంఘటనలు సంభవించకుండా తీరం వెంబడి ఎ స్ఐ వీరేంద్ర బాబు పోలీసు బందో బస్తును ఏర్పాటు చేశారు. గతంలో సం భవించిన ప్రమాదాల దష్ట్యా పో లీసులు ప్రజలను అ ప్రమత్తం చేశారు. సముద్రంలో లోతుకు వెళ్ళకుండా విజి ల్స్ వేస్తూ ప్రజలను అప్రమత్తం చేశారు. చెదురుమదు రుగా కురుస్తున్న వర్షపు జల్లులను ప్రజలు ఆస్వాదించా రు. ఏదేమైనా అధిక సంఖ్యలో తరలివచ్చిన ప్రజలతో కో డూరు సముద్ర తీరం కలకళలాడింది.

20 నుంచి ఉచిత పశు వైద్య శిబిరాలు

ప్రజాశక్తి-కందుకూరు : ఈనెల 20 నుండి 31 వరకు కందుకూరు మండలం లోని అన్నీ పంచాయతీలలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు జరుగుతాయని మండల ఇంచార్జి పశు వైద్యులు డాక్టర్ యస్. సుధాకర్ తెలిపారు. 20న మాచవరం, కోవూరు, 21న పాలూరు, పందలపాడు, 22 శ్రీరంగరాజపురం, జిల్లలమూడి ,23 మోపాడు, నారిశెట్టివారిపాలెం ,24కొండముడుసుపాలెం, కొండికందుకూరు, 25 అనంతసాగరం ,విక్కిరాలపేట, 27న మహాదేవపురం, బలిజపాలెం, 28న ఓగూరు, కమ్మవారిపాలెం, 29న కంచరగుంట జి. మేకపాడు, 30న పలుకూరు ఆరోగ్య శిబిరం జరుగుతాయని తెలిపారు.ఆరోగ్యశిబిరాలలో దూడలు, గేదలకు డివార్మింగ్ మందులు, గొర్రెలు , మేకలలో నట్టల నివారణ మందులు, బొబ్బ రోగం రాకుండా ముందస్తుగా టీకాల కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. కావున మండలంలోని పశు పోషకులు, గొర్రెల, మేకల పెంపకందార్లు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ సుధాకర్ తెలిపారు.

పిచ్చిమొక్కలు తొలగించరూ..

ప్రజాశక్తి-కోవూరు

ప్రపంచం మేధావి రాజ్యాంగ నిర్మాణకర్త డాక్టర్ బి ఆర్ విగ్రహం ఉందని కూడా పోతిరెడ్డి పాలెం పంచాయతీ గుర్తించక పోవడంతో పెన్నా పొర్లు కట్ట మరమ్మతుల పనులలో భాగంగాఅంబెడ్కర్ విగ్రహం మునిగే విదంగా మట్టిని పోయడం లాంటిచర్యలు హేయమైనవని పలువురు విమర్శలు చేస్తున్నారు.విగ్రహం చుట్టూ పిచ్చి మొక్కలు ఏర్పడి ఉన్నప్పటికీ ఈ పంచాయతీ చోద్యం చూస్తుంది.ఈ అంబెడ్కర్ విగ్రహం ఏర్పడి 20ఏళ్ళు దాటింది. సుగర్ ఫ్యాక్టరీ ఎదుట ఉన్న అంబెడ్కర్ విగ్రహం ను పంచాయతీ పట్టించుకు పోవడం వల్ల ఆయా సర్పంచ్ లపై విమర్శలు వెలు వెత్తు తున్నాయి. ప్రపంచస్థాయిలో ఉన్న మేధావి విగ్రహం లపై చిన్న చూపు పెట్టి. పంచాయతీ స్థాయిలో ఉన్న రాజకీయా నాయకులు విగ్రహంలను గ్రామ ముఖద్వారం వద్ద ఏర్పాటు చేసి పవర్ లో ఉన్న ఎమ్మెల్యే లచే ప్రారంభం చేయడం సిగ్గుచేటుగా ఉందని ప్రజలు అన్నారు.

యువతకు సూచనలు..

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

మసీదులో ఐదు పూటలా నమాజు చదివే విధంగా ఇమామ్ అహ్మద్ రజా యువతకు విద్యాబుద్ధులు నేర్పించడంలో కృషి చేశారన్నారు. బుచ్చిరెడ్డిపాలెం పట్టణం ఖాజా నగర్ లో ఆల్ అమీన్ మద్రాస 4.వ వార్షికోత్సవం ఇమామ్ అహ్మద్ రజ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆల్ హజ్ షేక్ బాషా సాహెబ్ నూరి, మత పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మద్రాస లోని విద్యార్థులకు దాతల సహకారంతో క్విజ్ పోటీలు నిర్వహించారు. పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేసి ఖురాన్ అభ్యసించి పూర్తి చేసిన విద్యార్థులకు ఖురాన్ గ్రంధాన్ని బహుకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అహ్మద్ రజా కషి ఎంతో ఉందన్నారు. చిన్నారులకు వారి యొక్క తల్లిదండ్రులు ఇస్లాం మత సంప్రదాయాల గురించి వివరించి మంచి మార్గంలో నడిచే విధంగా చూడాలన్నారు. వారిని మద్రాస లకు పంపించి ఖురాన్ వాక్యాలు చదివే విధంగా చేస్తే చెడు మార్గాలకు లోనవ్వకుండా దైవ మార్గంలో నడుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు , పలువురు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

మసీదులో ఐదు పూటల నవాజ్ చదివిస్తూ యువతకు చిన్నారులకు, విద్యాబుద్ధులు నేర్పించడంలో ఇమామ్

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేద్దాం..

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.వెంకటేశ్వర్లు

ప్రచారంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి వెంకటేశ్వర్లు, నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు

నాలుగు దశాబ్దాల అనంతరం నగరంలో జరుగుతున్న సిపిఎం రాష్ట్ర 27వ మహాసభలను విజయవంతం చేసేందుకు సమిష్టి కృషి చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.వెంకటేశ్వర్లు పిలుపు నిచ్చారు. భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) ఆంధ్ర ప్రదేశ్ 27వ రాష్ట్ర మహాసభలు నగరంలో ఫిబ్రవరి 1,2,3 తేదీలలో జరుగుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని నగర పరిధిలోని 16 డివిజన్ గుర్రాలు మడుగు సంఘంలో సిపిఎం ప్రార్టీ శ్రేణులు ఇంటింటికి తిరిగి ప్రజలను కలిసి మహాసభ ప్రాధాన్యతను వివరించి మహాసభలు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. మోహన్ రావు, నెల్లూరు నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, నగర కార్యదర్శి వర్గ సభ్యులు కాయం శ్రీనివాసులు పాల్గొని ప్రజలను కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమంలో అత్యంత కీలక పాత్ర పోషించిన, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించిన ఆదర్శ నేత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య జన్మించిన సిపిఎం రాష్ట్ర 27వ ఆంధ్రప్రదేశ్ మహాసభలు నిర్వహించడం గర్వకారణమని అన్నారు. మహాసభ ప్రాధాన్యతను వివరిస్తూ ప్రజలను కలుస్తున్న సందర్భంలో ప్రజలందరూ నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడే సిపిఎం పార్టీ అభివృద్ధి కావాలని,మహాసభల జయప్రదం కోసం ప్రతి ఒక్కరం తప్పక కృషి చేస్తామని,పాల్గొంటామని అపూర్వమైన ఆదరణ చూపిస్తున్నారని అన్నారు. పేదలు ఇచ్చిన చిన్న చిన్న విరాళాలతోనే మహాసభలు నిర్వహిస్తామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల సమస్యలు పరిష్కరించే ప్రజా ఉద్యమాలు పోరాటాలు, అభివృద్ధిలో ప్రభుత్వాలు అనుసరించే సక్రమమైన విధానాలు కోసం భవిష్యత్ పోరాటాలు రాష్ట్ర మహాసభలలో సింహపురి గడ్డపై రూపకల్పన జరుగుతుందని అన్నారు. సిపిఎం రాజకీయ విధానాన్ని,భవిష్యత్తు ప్రణాళికను సింహపురి వేదికగా ప్రకటించ బోతున్నట్టు తెలిపారు. దీనిలో భాగంగా ఫిబ్రవరి 3వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు ఆత్మకూరు బస్టాండ్ సెంటర్ నుండి మహాప్రదర్శన మరియు వి. ఆర్. సి గ్రౌండ్స్ లో భారీ బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు.వేలాదిగా ప్రజలు పాల్గొని జయప్రదం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. 16వ డివిజన్ శాఖ కార్యదర్శులు ఎం ఆనంద్ కుమార్, కే సంపూర్ణమ్మ, కుమార్, రాజా, ఆటో కార్మికులు స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

కందుకూరులో వాల్ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు సిపిఎం కార్యాలయంలో ఆదివారం సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం ఆంధ్ర ప్రదేశ్ 27వ రాష్ట్ర మహాసభ గోడ పత్రికను నాయకులు ఆవిష్కరించారు. ఫిబ్రవరి 1 ,2 ,3 తేదీలలో నెల్లూరులో మహాసభలు జరుగుతున్న సందర్భంగా సిపిఎం 27వ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్ ను విడుదల చేయడం జరిగింది. విడుదల చేసిన వారు సిపిఎం సీనియర్ నాయకులు ముప్పరాజు కోటయ్య , సిపిఎం పట్టణ కార్యదర్శి ఎస్ ఏ గౌస్, సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు షేక్ మున్వర్ సుల్తానా ,సిపిఎం మాజీ మున్సిపల్ కౌన్సిలర్ నాదెళ్ల కోటేశ్వరావు, న్యాయవాది ఎం మల్లికార్జున రావు, సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు ఎస్ కే మల్లికా ,ఎం పద్మ ,ఎస్ పవన్ కుమార్ ,డి ఎం రాయుడు వున్నారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి ఎస్ ఎ గౌస్ మాట్లాడుతూ నెల్లూరులో జరుగనున్న సిపిఎం 27వ రాష్ట్ర మహాసభలు సందర్భంగా 3న సోమవారం మధ్యాహ్నం మూడు గంటలకు ఆత్మకూరు బస్టాండ్ వద్ద నుండి ప్రదర్శన మొదలవుతుందని సాయంత్రం నాలుగు గంటలకు వీఆర్సి గ్రౌండ్ లో బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. ఈ బహిరంగ సిపిఎం అగ్రనాయకులు ఎంఏ బేబీ, బి వి రాఘవులు , సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు రాష్ట్ర నాయకులు పాల్గొని మాట్లాడుతారని తెలిపారు. కావున ప్రజలందరూ ఈ ప్రదర్శన బహిరంగ సభలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా గౌస్ కోరారు.

కార్మికుడు సుబ్బు మృతదేహానికి నివాళి అర్పిస్తున్న నాయకులు

కార్పొరేషన్ కార్మికుడు ఆకస్మిక మృతి

నివాళి అర్పించిన సిఐటియు, సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు

నగర పాలక సంస్థ యూనియన్ లో పనిచేస్తూ, డ్రైవర్స్ కమిటీ అధ్యక్షుడిగా పనిచేస్తూ తోటి కార్మికులతో స్నేహపూర్వకంగా కలివిడిగా కలిసి తిరిగి చేరుకూరు సుబ్రహ్మణ్యం అలియాస్ 'సుబ్బు'(30) ఆకస్మికంగా మృతి చెందారు. ఇటీవల కాలంలో అనారోగ్యానికి గురికావడం (విషజ్వరం) తో నారాయణ వైద్యశాలలో చికిత్సలు పొందుతున్నారు. సంతపేట లోని బుజ్జమ్మ రేవు వద్దనున్న సుబ్బు స్వగృహం వద్దకు మృతదేహాన్ని తరలించారు. మృతుడికి ఒక కూతురు, ఒక కుమారుడు ఉన్నారు. మునిసిపల్ కార్మికుల హక్కుల సాధనకై జరిగిన అనేక పోరాటాల్లో,ఎంతో చొరవతో, ధైర్యంగా కార్మికుల అందరిని ఉత్సాహపరుస్తూ, ఉత్తేజపరుస్తూ పాల్గొన్న సుబ్బు దూరమవడంయూనియన్‌కు తీరని లోటు. ఈ సమాచారం తెలుసుకున్న ఏపిమున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు), సిపిఎం నగర కమిటీ నాయకులు సుబ్బు మృత దేహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం మృతుని కుటుంబానికి యూనియన్ తరపున తీవ్ర సంతాపాన్ని తెలిపారు. ఏపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కత్తి శ్రీనివాసులు, కె.పెంచలనర్సయ్య పలువురు మహిళా కార్మికులు పాల్గొన్నారు

సుబ్బు (ఫైల్)

షాదీమంజిల్ నిర్మాణం చేపట్టాలి : ఎఐవైఎఫ్

ప్రజాశక్తి-నెల్లూరు

స్థానిక 54 డివిజన్ పరిధిలోని వెంకటేశ్వరపురం ప్రాంతంలోని గత 15 ఏళ్ల క్రితం టిడిపి హయాంలో ప్రారంభించిన షాదీ మంజిల్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ షేక్ మున్న పేర్కొన్నారు. ఆదివారం ఈ మేరకు ఆయన పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేశారు. గతంలో టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో అప్పుడు మున్సిపల్ శాఖ మంత్రిగా వ్యవహరించిన నారాయణ ఈ షాదిమందిర్ నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రజలకు అందజేస్తామని వాగ్దానం చేసి నప్పటికీ కేవలం పిల్లర్ కే పరిమితం అయిపోయిందన్నారు.వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో , ఎన్నికల ప్రచార సమయంలో టిడిపి నాయకులు మరో అడుగు ముందుకు వేసి తెలుగుదేశం పార్టీ అధికారులు వచ్చిన తర్వాత ప్రస్తుత మంత్రి నారాయణ తన సొంత నిధులతో ఈ నిర్మాణ పనులు పూర్తి చేస్తామని హామీలు ఇచ్చారన్నారు. ఈ హామీలు కేవలం మాటలకు మాత్రమే పరిమితం అయ్యా యన్నారు. గత 32 ఏళ్ల నుంచి ఇక్కడ ప్రజల్ని ఏ ఒక నాయకుడు కూడా పట్టించుకోకుండా కేవలం ఓటు బ్యాంకు లాగానే చూశారన్నారని, ఇప్పటికైనా ఈ సమస్యపై స్పందించి మంత్రి నారాయణ ఈ షాది మందిని పూర్తి చేయాలని కోరారు.

మాట్లాడుతున్న షేక్ మున్నా

సిపిఎం నాయకులు

మల్లికార్జునకు పితృవియోగం

ప్రజాశక్తి -గుడ్లూరు

గుడ్లూరు సిపిఎం శాఖ కార్యదర్శి గుత్తి మల్లికార్జున తండ్రి గుత్తి వీరాంజనేయులు (60) గుండెపోటుతో శనివారం రాత్రి మృతిచెందారు. ఆయన స్వగ్రామం అయిన పెద్ద పవని కి తరలించారు గుడ్లూరు మండలం సిపిఎం కన్వీనర్ జీ వెంకటేశ్వర్లు సీనియర్ సిపిఎం నాయకులు మద్దిశెట్టి జాలయ్య రామకష్టయ్య కె వెంకయ్య నారాయణ పాలకుర్తి నాగేశ్వరరావు పెద్ద మాల కొండయ్య కొమరగిరి అంజయ్య ఎం వెంకటేశ్వర్లు మహిళా సంఘం నాయకురాలు సుంకర విజయలక్ష్మి సిపిఎం సానుభూతిపరులు ఆదివారం పెద్ద పవన్ కి చేరుకొని వీరాంజనేయులు భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం జరిగిన అంత్యక్రియలో పాల్గొన్నారు.

వీరాంజనేయులు (ఫైల్)

'నుడా' ఛైర్మన్ ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-నెల్లూరు

రాజకీయంగా నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆకాంక్షించారు.కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆయనకు బాలకృష్ణ ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. రాజకీయంగా ప్రతి నిర్ణయంలో, ప్రతి అడుగులో తోడుగా ఉంటానని బాలకృష్ణ ఆయనకి భరోసా ఇచ్చారు . అనంతరం కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి దంపతులు బాలాజీ నగర్ లోని అద్దాల సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తనను ఈ స్థాయికి తీసుకువచ్చిన బాలకృష్ణకు, సిటీ నియోజకవర్గ ప్రజలు కార్యకర్తలకు ఎల్లవేళలా రుణపడి ఉంటానని కోటంరెడ్డి వెల్లడించారు.ఆయన పుట్టినరోజు సందర్భంగా పలు డివిజన్లో టిడిపి నేతలు సేవా కార్యక్రమాలతో పాటు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.తనపై ఉన్న అభిమానంతో ఆలయాలలో పూజా కార్యక్రమాలు నిర్వహించిన ప్రతి ఒక్కరికి కోటంరెడ్డి పేరు పేరు నా కతజ్ఞతలు తెలిపారు.సాయినాధుని ఆశీస్సులతో ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం భాగ్యం తనకు దక్కుతుందని ఆయన అన్నారు.